# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 11 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 13






# అన్న కొడుకు పెళ్లిలో అంతా తానై...

**– వ్యవహరించిన మంత్రి పువ్వాడ అజయ్**
**–మంత్రి గా అజయ్ జీవితంలో మరపురాని అనుభూతి**
**–ఇద్దరి మనవళ్ల పెళ్లిళ్లు దగ్గరుండి కళ్లారా చూసి ఉప్పొంగిన**
**– పువ్వాడ నాగేశ్వరరావు దంపతులు**



**ఖమ్మం, ఫిబ్రవరి 10(మనం న్యూస్) :** మంత్రి అజయ్ కువూర్ కొద్దికాలంలోనే తన కుమారుడితోపాటు, తన అన్న కుమారుడి పెళ్లిళ్లు చేశారు. ఇద్దరు కుమారులు నరేన్, నయన్ రాజ్ లు ఇద్దరు డాక్టర్లు కావడం విశేషం. వారిద్దరూ ఖమ్మంలోని మమతా మెడికల్ కాలేజీ లోనే చదివారు. ఇద్దరికీ మంచి పెళ్లి సంభందాలు దొరికాయి. ప్రముఖ సిపిఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు కు ఇద్దరు కుమారులు, వారిలో పెద్దవాడైన ఉదయ్ చనిపోయారు . తర్వాత ఆ కుటుంబ భాద్యత అంతా తండ్రి కొడుకు లైన నాగేశ్వరరావు , అజయ్ కుమారులే చూస్తున్నారు . ఉదయ్ భార్య జయశ్రీ కూడా ఖమ్మం మున్సిపాలిటీలో సిపిఐ కౌన్సిలర్ గా పనిచేశారు . ప్రస్తుతం మమతా మెడికల్ విద్యాసంస్థల కార్యదర్శిగా పని చేస్తున్నారు . ఉదయ్ లేని లోటు ఎక్కడ కనపడనివ్వలేదు .. కుటుంబం అంతా పువ్వాడ నేర్పిన కమ్యూనిస్ట్ క్రమశిక్షణలో పెరిగింది. ఆబాటలోనే చాలాకాలం నడిచింది. పువ్వాడ అజయ్ కుమార్ రాజకీయాల్లో ఆశక్తితో సిపిఐ నుంచి బయటికి వచ్చి మొదట కాంగ్రెస్ నుంచి ఖమ్మం ఎమ్మెల్యేగా ఎన్నికై తర్వాత టీఆర్ యస్ లో చేరి తిరిగి ఖమ్మం నుంచి గెలుపొంది కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేస్తున్నారు . ఇప్పుడు ఆయన తండ్రికి మించిన 2లో...



# ఎక్కడ చూసినా కరెంట్ కోతలే...

**కల్వకుంట్ల రాజ్యాన్ని ఖతం చేస్తాం**
**ప్రజా రాజ్యంలో రైతులకు స్వర్ణయుగం**
**హాథ్ సే హాథ్ జోడో యాత్రలో రేవంత్ రెడ్డి**
**పొన్నెకల్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలిసి ధర్నా**

**ఖమ్మం, ఫిబ్రవరి 10(మనం బ్యూరో) :** రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంట్ కోతలే కన్పిస్తున్నాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కామేపల్లి మండలంలో రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర శుక్రవారం ఉదయం కామేపల్లి మండలం లచ్చతండా నుండి ప్రారంభమైంది. పొన్నెకల్ సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. రాత్రి కొత్త లింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో అయిదు సార్లు ఓటమి ఎరుగని 2లో...

# కలెక్టర్ విస్తృత పర్యటన

**– పలు అభివృద్ధి పనుల పరిశీలన**
**– పనుల పట్ల కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం**
**– ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు సంస్థకు కేటాయించడంపై సీరియస్**
**– తక్షణమే రద్దు చేయాలంటూ అధికారులకు ఆదేశం**



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కలెక్టర్ విపి గౌతమ్ విస్తృత పర్యటన చేశారు. నేలకొండపల్లి గ్రామపంచాయతీ సమీపంలోని బౌద్ధ స్థూపాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని మరింత ఆధునికరించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే స్థానిక గ్రామపంచాయతీ గ్రీన్ బెల్ట్ స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేట్ సంస్థకు కేటాయించడంపై ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను ప్రజోపకరమైన అవసరాలకు వినియోగించాలే 2లో...





# 3 గంటల నిరీక్షణ..... 3 నిమిషాలలో ముగింపు

**– కారేపల్లిలో అభివాదానికే పరిమితమైన రేవంత్‌రెడ్డి**
**– కార్యకర్తలకు నిరాశ**

**కారేపల్లి, ఫిబ్రవరి10 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శుక్రవారం కారేపల్లిలో చేసిన పర్యటన కార్యకర్తల్లో నిరాశ నింపింది. హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కామేపల్లి మండలానికి చేరుకున్న రేవంత్ రెడ్డి షెడ్యూల్ కారేపల్లిలో లేకపోయినా మండల నాయకత్వం చోరవతో కారేపల్లి పర్యటన ఖరారైంది. ఈక్రమంలో మండల నాయకులు సుమారు 300 మంది కార్యకర్తలతో మూడు గంటలకు పైగా కారేపల్లి బస్‌స్టాండ్ సెంటర్‌లో రేవంత్‌రెడ్డి కోసం నిరీక్షించారు. ఈ నిరీక్షణ కేవలం మూడు నిమిషాలలో ముగిసింది. రేవంత్ రెడ్డి కారేపల్లి బస్‌స్టాండ్‌సెంటర్‌లో తన వాహనంలోనే అభివాదం చేస్తూ వెళ్ళిపోయారు. రేవంత్‌రెడ్డి ప్రసంగం కోసం నిరక్షించిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులను నిరాశపరుస్తూ చేసిన పర్యటన కేవలం అభివాదానికే పరిమితమైంది. దీంతో కార్యకర్తలు అభిమానులు వెనదిరిగారు.

# అన్న కొడుకు పెళ్లిలో

(మొదటి పేజీ తరువాయి)

తనయుడిగా పేరు తెచ్చుకున్నారు .పువ్వాడ ఫ్యామిలీ పూర్తిగా రాజకీయ నేపథ్యం కలిగి ఉంది .ఉదయ్ , అజయ్ ల పిల్లలు ఇద్దరు డాక్టర్లు కావడం వారి కుటుంబ చరిత్ర నేపథ్యంలో ఇద్దరికీ మంచి సంభందాలు లభించడం సంతోషించ తగ్గ విషయం. పువ్వాడ నాగేశ్వరరావు ఇద్దరి మనవళ్ల , పెళ్లిళ్లలో విషయంలో మంత్రి అజయ్ అంతా తానై వ్యవహరించారు . తన సొంతకొడుకుతో సమానంగా అన్న కొడుకు పెళ్లిని ఘనంగా నిర్వహించారు .ఆయన్ను తన కొడుకుగా భావించి ఎక్కడ ఎలాంటి లోటు రాకుండా పెళ్లి అనే శుభకార్యాన్ని నిర్వహించడంతో పలువురు అజయ్ ని అభినందిస్తున్నారు .ఇక సిపిఐ వెటరన్ లీడర్ గా ఉన్న పువ్వాడ నాగేశ్వరరావు కు సైతం ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంభందాలు,పలుకుబడి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సిపిఐ ఫ్లోర్ లీడర్ గా , మండలిలో సిపిఐ నాయకుడిగా వ్యవహరించారు . అనేక పరీక్షా సమయాల్లో ప్రభుత్వానికి మంచి సలహాలు అందించడంతోపాటు ప్రజాసమస్యలను సభ దృష్టికి తెచ్చి పరిష్కరించడం ద్వారా ప్రజల మన్ననలు పొందారు .ఇద్దరి మనవళ్ల పెళ్లిళ్లు దగ్గరుండి చూసిన పువ్వాడ నాగేశ్వరరావు ,విజయమ్మ దంపతులు ,జీవితంలో ఇంతకన్నా ఇంకేమి కావాలని మురుసిపోయారు .తమ మనవళ్ళు ప్రయోజకులు అవ్వడమే కాకుండా పిల్లా జెల్లలతో కలకలం వర్ధిల్లాలని ఆశ్వీరదించారు .ఈజీవితానికి ఇది చాలని పువ్వాడ దంపతులు ఆనంద భాష్పాలు రాల్చడం అక్కడున్న పలువురి హృదయాలను కట్టిపడేసింది . మంత్రి అజయ్ కి కూడా జీవితంలో ఇది మరుపురాని అనుభూతి అనడంలో సందేహంలేదు పెళ్లి ఈ నెల 8 న గుంటూరు జిల్లా మంగళగిరిలో జరగగా ,రిసెప్షన్ ఖమ్మంలోని మమతా మెడికల్ కాలేజీ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి,జడ్పీ చైర్మన్ కమల్ రాజు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు,ఎమ్మెల్సీ తాత మధు, కలెక్టర్లు గౌతమ్, అనుదీప్, ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్,కొత్తగూడెం ఎస్పీ వినిత్, మాజి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం,మేయర్ నీరజ, సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకులు చాడా వెంకట్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

















# రాష్ట్రంలో ఎక్కడ చూసినా....

(మొదటి పేజీ తరువాయి)

నేత రాంరెడ్డి వెంకట్ రెడ్డి.అందరికీ సహకరించిన గొప్ప నాయకుడు రాంరెడ్డి వెంకట్ రెడ్డి..ప్రజలకు సేవలందించేందుకు రాంరెడ్డి సోదరులు తమ జీవితాలను పణంగా పెట్టారని అన్నారు. అనారోగ్యంతో మరణించిన రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణిని ఏకగ్రీవం చేసాం..ఎవరైనా ఎమ్మెల్యే మరణిస్తే వారి కుటుంబ సభ్యులను ఏకగ్రీవం చేసే సాంప్రదాయం ఉండేది. ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కి ఉప ఎన్నికలో అభ్యర్థిని పెట్టి ఆ కుటుంబాన్ని అవమానించారని తెలిపారు. మీరు అభిమానంతో గెలిపించిన ఎమ్మెల్యే దొరగారి గడీలో గడ్డి తినేందుకు వెళ్లారు. పార్టీ ఫిరాయించిన 12మంది ఎమ్మెల్యేలను రాజకీయంగా బొంద పెట్టాల్సిన బాధ్యత తెలంగాణా సమాజంపై ఉంది. ఈ 12 మందిని ప్రజా కోర్టులో ఉరి తీసినా తప్పులేదన్నారు. నిజంగా కేసీఆర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ భావిస్తే 12 మంది ఎమ్మెల్యేలపై కూడా సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు 12 మందిపై కూడా విచారణ చేయించాలి. అలా చేయకపోతే బండి సంజయ్, కిషన్ రెడ్డి కేసీఆర్ కు లొంగిపోయినట్లేనని అనానరు. నకిలీ విత్తనాల్లా.. తెలంగాణ రాజకీయాల్లో నకిలీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఆ 12 మందిని డిపాజిట్లు రాకుండా ఓడగొట్టాలి.. రాజకీయంగా బొంద పెట్టాలన్నారు. గొప్పలు మాట్లాడే కేసీఆర్ సరిహద్దులో జవాన్ చనిపోతే ఆ కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఆదుకోలేదు. సంతోష్ బాబు భార్యకు ఉద్యోగం ఇచ్చారు..భూక్యా రమేష్ కుటుంబాన్ని ఎందుకు ఆదుకోరని ప్రశ్నించారు. ఆనాడు వైఎస్ నేతృత్వంలో రైతులకు 9 గంటలు నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చిందని, ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలపై రైతులు రోడ్డెక్కుతున్నారని అన్నారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన ఘటన మరచిపోలేదన్నారు. అందుకు కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. 24 గంటల పాటు కరెంట్ ఇవ్వడం కేసీఆర్ తో కాదన్నారు. ఈ ప్రాంతంలో 29 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు.. దళితులకు మూడెకరాలు ఇవ్వలే..రైతులకు లక్ష రుణమాఫీ చేయలేదు..ఈ పోరాటంలో కమ్యూనిస్టులు కలిసిరావాలన్నారు. కల్వకుంట్ల రాజ్యాన్ని ఖతం చేసి ప్రజా రాజ్యాన్ని నిర్మించుకుందామన్నారు. జనవరి 1, 2024లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. ఇళ్లు కట్టుకునే ప్రతీ పేదలకు రూ.5లక్షలు అందిస్తాం. రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ది.ఖాలీగా ఉన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. అటవీ భూముల హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలిచే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది. ఏ అవకాశం ఉన్నా...రాంరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబానికి రాజకీయంగా మంచి ప్రాధాన్యం ఇచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. జనవరి 26, 2024 బయ్యారం ఉక్కు కర్మాగారం కోసం శిలాఫలకం వేసే బాధ్యత మాది.బయ్యారం ఉక్కు కర్మాగారంతో వేలాది యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ యాత్రలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్, నేతలు మల్లు రవి, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యాత్ర సాగిందిలా...**

శుక్రవారం ఉదయం 11 గంటలకు కామేపల్లి మండలం లచ్చతండా నుండి పాదయాత్ర ప్రారంభం

మధ్యాహ్నం 12 గంటలకు బర్లగూడెం స్టేజీ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఓ ఇంటికి హాథ్ సే హాథ్ జోడో యాత్ర స్టిక్కర్ అతికించారు.

12.15 గంటలకు స్టేజీ వద్ద కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. అనంతరం పొన్నెకల్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.

1.30 గంటలకు బండిపాడు స్టేజీ వద్ద ఇటుక బట్టి కార్మికులతో మాట్లాడారు.

5.30 గంటలకు యాత్ర తిరిగి ప్రారంభమైంది. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. 6.30 గంటలకు గోవింద్రాలలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఓ ఇంటికి జోడో యాత్ర స్టిక్కర్ అతికించారు.

రాత్రి 7.30 గంటలకు కొత్తలింగాలలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. క్రాస్ రోడ్‌లో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు.

8 గంటలకు సమావేశం అనంతరం అక్కడే పార్టీ జెండా ఎగురవేసి కారేపల్లి బయలు దేరి వెళ్లారు.

8.30 గంటలకు కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కార్యకర్తలకు అభివాదం చేశారు.

9.00 గంటలకు ఇల్లందు మండలం రాజీవ్‌నగర్ తండాలో ఏర్పాటు చేసిన బస కేంద్రానికి చేరుకున్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

తప్ప ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు కేటాయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని తక్షణమే రద్దుచేసి స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ను సందర్శించి మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడికి వచ్చిన రోగుల సమస్యలను మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. సింగారెడ్డిపాలెం పాఠశాలను, పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పాఠశాల ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. స్థానిక మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో నిర్మించిన డివైడర్ నాసిరకంగా ఉండడంపై స్థానిక విలేకరులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. నేలకొండపల్లి చెందిన కనుమర్లపూడి కీర్తి శర్వాణి తనకు పెన్షన్ కార్డు వచ్చిన డబ్బులు అకౌంట్లో జమ కావడం లేదంటూ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, తహసిల్దార్ ధార ప్రసాద్, ఎంపీడీవో కే జమలారెడ్డి, టూరిజం శాఖ జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఎన్ఎస్పి డిఇ ఎన్ మన్మధరావు, ఆర్ అండ్ బి ఈఈ శ్యాంప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, భక్త రామదాసు విద్వత్ కళాపీఠం చైర్మన్ సాదు రాధాకృష్ణమూర్తి, ఎంపీఓ శివ, స్థానిక సర్పంచ్ రాయపడి నవీన్, ఈవో దేవేందర్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, ఈజీఎస్ ఏపిఓ ఆర్ సునీత, వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# మాటల గారడీతో నేడు గెలుపు నీదవ్వొచ్చు కానీ...

**– అంతిమ విజయం ధర్మానిదే**
**– అవిశ్వాసం ప్రకటించిన కౌన్సిలర్లు**
**– ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు**
**– నిజస్వరూపాన్ని (ఒక్కో నిజాన్ని) బయటపెడుతున్న విసిగి వేసారిన కౌన్సిలర్లు**



**ఇల్లందు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** ఇల్లందు మున్సిపల్ పాలకవర్గంలో గత కొంతకాలంగా మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై కౌన్సిలర్ల తిరుగుబాటు కొనసాగుతుంది. అది కాస్త చిలికి చిలికి గాలి వాన అయిన విధంగా నేడు రాష్ట్రంలో ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీలో దుమారం లేపుతున్న పరిస్థితి నెలకొని ఉంది. ఈ సందర్భంగా శుక్రవారం పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కౌన్సిలర్లుగా కొనసాగుతున్న వారు మున్సిపల్ చైర్మన్ దమ్మరపాటి వెంకటేశ్వరరావు జీవనశైలి తన విధి విధానాలను తెలుపుతూ శుక్రవారం పత్రిక ప్రకటనలు విడుదల చేశారు. ఆ ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు పట్టణ ప్రజలకు,పురప్రముఖులకు, పెద్దలకు ముఖ్యంగా మాపై నమ్మకంతో మాకు ఓటు వేసి గెలిపించిన ఓటరు దేవుళ్ళకు నమస్కారం.. గత 3 సం' లనుండి ఈరోజు వరకు ఇల్లందు లో జరుగుతున్న (మునిసిపల్ చైర్మన్ వ్యవహారం) మీకు అందరికి తెలుసు మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు డివి గురించి కొన్ని అణిముత్యాలు మారుమూల గ్రామం లో (ఎల్లబొడు మాణిక్యరం, కారేపల్లి మండలం) పుట్టి, పొట్టచేత పట్టుకోని ఇల్లందు పట్టణంకు వచ్చి నీకు తెలిసిన విద్యను వ్యాపారంగా చేసావు అవునా కాదా ? మిస్టర్ డివి కూటికి గతిలేని నిన్ను చేరదీసి స్కూల్ లు,కాలేజీలు పెట్టించిన గురువుకు (నాగిరెడ్డి సర్)కు పంగాణమాలు పెట్టింది నువ్ కాదా ? మిస్టర్ డివి నువ్ మహిళలను గౌరవించడం అనేది ఎంత వరకు కరెక్ట్ అనేది నువ్ నడిపిన స్కూల్, కాలేజ్ లో పని చేసి వెళ్లిన మహిళ టీచర్స్ అడుగుతే తెలుస్తుంది ? మిస్టర్ డివి ని వలన ఒక కుటుంబం నిలువునా మంటల్లో కాలింది నిజం కాదా ? మిస్టర్ డివి నీవు స్త్రీ లొలిడివి కాదా ? పేకాట పాపారావు కాదా ? పక్క రాష్ట్రం లలో గోవా,ఢిల్లీ, బెంగుళూరు హైదరాబాద్ లో నెలకు ఒకసారి వెళ్లి చేసే పాడు పనులు ఏమిటి అనేది తెలియదా ? మిస్టర్ డివి ఇంటిపై జరిగిన, జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు ప్రజలకు తెలియదా ? మిస్టర్ డివి క్కడో ఉన్న నిన్ను (విద్య వ్యాపారం చేసుకునే నిన్ను) తీసుకొని వచ్చి మునిసిపల్ చైర్మన్ చేసిన గౌరవ ఎంఎల్ఏ భర్త ఏ ఎం సి చైర్మన్ హరిసింగ్ పై నువ్ నీకు అనుకూల (కుల)పత్రికలలో షాడో ఎమ్మెల్యే ప్రోద్భలంతో మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము అని ప్రచారం చేయించడం లేదా ? మిస్టర్ డివి జిల్లా కు సంభందం లేని నికులం వాడు ఉన్నాడు అని అహంతో ఈరోజు గిరిజన ఎమ్మెల్యే కుటుంబం ను బ్లాక్ మెయిల్ చేస్తున్నది నీవు కాదా ? మిస్టర్ డివి ముఖ్యమంత్రి తో మంత్రులు కేటీఆర్ పువ్వాడ తో నియోజకవర్గ పట్టణ సమస్యలు చెప్పి అభివృద్ధి గురించి నిధులు ఎంఎల్ఏ తెస్తే అది నువ్ తెచ్చినట్లు,అభివృద్ధికి నిసొంత డబ్బులు ఖర్చు చేస్తున్నట్లు ని సొంత డబ్బా కొట్టుకుంటూ మెసేజ్ లు సోషల్ మీడియాలో పెట్టుకొని ప్రచారం చేసుకుంటుంది నిజం కాదా ? మిస్టర్ డివి.నీకు నిజంగా ఎం.ఎల్.ఎ పై గౌరవం ఉంటే, బిఆర్ఎస్ పార్టీ గురించి నువ్ కష్టపడేది అయితే,చదువుకున్న వాడివి కదా,3 సం' చైర్మన్ పదవి అనుభవించావు కదా, నా వలన ఎమ్మెల్ఏ దంపతులకు బి ఆర్ఎస్ పార్టీకి కానీ నష్టం కలగ కూడదు అని రాజీనామా ఎందుకు చేయడం లేదు ? మిస్టర్ డివి,మునిసిపల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ని బినామీ (గడిపర్తి శ్రీను) ఉన్నది నిజం కాదా ? మిస్టర్ డివి..నీవు చైర్మన్ అయిన తరువాత వచ్చిన అక్రమ సంపాదన తో నీకు అహం పెరగడంతో నీకు ఉన్న సన్నిహితులు దూరం అయినది నిజం కాదా ? మిస్టర్ డివి .ఇంకా చెప్పుకుంటూ పోతే చదవడానికి,వ్రాయడానికి పుస్తకం పడుతుంది,నీకు ఇప్పటికి అయిన గౌరవ ఎంఎల్ఏ దంపతుల పై, బి ఆర్ ఎస్ పార్టీ పై గౌరవం ఉంటే,వారి శ్రేయస్సు కోరుకునేవాడివే అయితే మహిళల పట్ల గాని, ఎస్సీ, ఎస్ టి, బి సి, లపై నీకు గౌరవం ఉంటే ఇప్పటికి పోయింది ఏమి లేదు రాజీనామా చేయి,అంతే కాని ఆత్మగౌరవం కోసం గత ఏడాది నుండి నిపై పోరాడుతున్న మమ్ములను కించపరిచేలా డబ్బులకు అమ్ముడు పోయాము అని,మా వెనుకాల షాడో ఎం.ఎల్.ఎ ఉన్నారు అని ప్రచారం చేస్తున్నావు,ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు ఏమనాలో తెలియడం లేదు ఎందుకంటే. డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ కల్పించిన రాజ్యాంగ పరమైన హక్కులు అమలు జరగడం లేదు ఇంకా అగ్రకులాల క్రింద అణిచివేయబడుతున్నాము కాదా ? చెప్పండి, ఎందుకు అంటున్నాము అంటే ఈ మాట ప్రజల చేత ఎన్నుకోబడ్డ శాసనసభ సభ్యులకు ఎం.ఎల్.ఎ కి) అధికారం ఉపాయిగించుకునే అవకాశం లేదు, ఎందుకంటే వారు గిరిజనులు కాబట్టి (ఒకరు జిల్లా పార్టీ అధ్యక్షులు, మరొకరు మన ఎంఎల్ఏ ),కానీ జిల్లా కానీ అతను శాసనమండలి సభ్యుడు ( ఎమ్మెల్ సి) పెత్తనం చేయవచ్చు (కమ్మ కాబట్టి) ఇంకా దౌర్భాగ్యం ఏమిటి అంటే అట్టి అహంకారిని పదవి నుండి కాపాడుకోవడానికి

1) ఒకడు ముందు ఉండి(పట్టణ కార్యదర్శి పరుచూరి) బి సి, వైశ్యల ఇండ్ల ముందు ధర్నా చేయిస్తాడు,దానికి ఒక్క వైశ్యుడు బిసి, లు స్పందించం2) వారిని కాపాడుకోవడానికి ఒకడు (యలమద్ది రవి) ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియా లో పోస్టులు పెడతాడు,మనం ఒక్కరు కూడా ఖండించం,3) వారిని కాపాడుకోవడానికి ఒకడు (తుమ్మలపల్లి ప్రసాద్) వారికి అనుకూలమైన వార్తలు వ్రాస్తాడు,కానీ దానిని ఖండించం

4) అతని బినామీ గడిపర్తి శ్రీను గ్యాంగ్ లు దింపుతాడు,అందులో అందరూ మనవాళ్లే ( ఎస్సీ, ఎస్టీ, బీసీ,) మైనారిటీ లు)కానీ మన వాళ్ళు మన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లు అయిన అజాం అన్న,వార రవి అన్న, అబ్దుల్ నబీ అన్న,అంకాపాక నవీన్ అన్న,మేకల శ్యామ్ అన్న,నెమలి ధనలక్ష్మి, మోగిలి లక్ష్మి అక్క,కాల్వల సుధాకర్ (లాయర్)అన్న, మెరుగు కార్తిక్ తమ్ముడు ఇలా మన వాళ్ళు మన ఇండ్ల ముందు ధర్నా లు,కోడిగుడ్లతో దాడులు చేస్తారు,వారు వేస్తున్న రాజకీయ కుట్రలలో మనవాళ్ళతో మనల్నే శాశిస్తున్నారు అది గమనించండి సోదరులారా, రానున్న రోజుల్లో ఏదయితే పట్టణ ప్రజలు నిన్ను డివి సర్ అని గౌరవం ఇచ్చారో,అదే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు. గుర్తుపెట్టుకో,చిట్ట చివరిగా ఒకమాట ఈరోజు నువ్ అధర్మాంగా గెలవొచ్చు కానీ ఏరోజుకు అయిన ధర్మందే గెలుపు అవుతుంది గుర్తుపెట్టుకో...బాధిత మహిళ ఎస్సీ, ఎస్ టి, బిసి, కౌన్సిలర్స్, ఇల్లందు.


# ఏ కష్టమొచ్చినా మేమున్నం

**– మణుగూరు టౌన్ అధ్యక్షులు లింగంపల్లి రమేష్**



**మణుగూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** మణుగూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కి మరియు జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ పిలుపుమేరకు బిజెపి భరోసా యాత్ర ద్వారా కెసిఆర్ నిరంకుశ అవినీతి కుటుంబ పాలనతో గోసబడుతున్న ప్రజల కోసం మేమున్నామని భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని ఏ కష్టం వచ్చినా మీకు మేమున్నామని గాంధీ నగర్ లోని గ్రామ ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగినది అదేవిధంగా బిజెపి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూనే రాష్ట్రంలో కల్వకుంట్ల ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించడం జరిగినది రానున్న కాలంలో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి సాగనంపడం ఖాయమని అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు మణుగూరు మున్సిపాలిటీకి నిధుల వరద వస్తుందని పత్రికా ప్రకటనలతో పరిమితమవుతున్నారు ఆ నిధుల వరద ఏ నాయకుడు జేబులోకి వెళ్తుందో మణుగూరు మున్సిపాలిటీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు. పట్టణ ప్రధాన కార్యదర్శి బీరా రమేష్. కట్ట నారాయణమూర్తి. సీనియర్ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు. జిల్లా కార్యదర్శి చిర్ర సరస్వతి. మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎర్రోజు నాగమణి. ఓబీసీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మీసాల దుర్గారావు. ఓబీసీ పట్టణ అధ్యక్షులు అనా భక్తుల వెంకన్న. నాయకులు పల్లపు కిషోర్. భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నియోజక వర్గంలో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఈ మేరకు అశ్వారావుపేట నియోజక వర్గంలో ఉన్న సమస్యల పై సంబంధిత మంత్రులను కలుస్తు వినతి పత్రాలు అందజేస్తూ సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తున్నారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గంలో పంట పొలాలకు విద్యుత్ సరఫరాపై మరియు తదితర సమస్యల పై విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డినీ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో సమస్యలు పరిష్కారిస్తానని తెలిపారు.

# మంత్రి పువ్వాడ సోదరుడు తనయుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన బీఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** ఖమ్మం మమత మెడికల్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోదరుడు పువ్వాడ ఉదయ్ కుమార్ తనయుడు నరేన్ రాజ్ , సాయి షిరిని రిసెప్షన్ వేడుకకు హాజరైన దమ్మపేట సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు , పోతినేని శ్రీ రామ వెంకటరావు , కేవీ. సత్యనారాయణ , యార్లగడ్డ ఈశ్వరరావు , కూకలకుంట రవి , ముష్టిబండ సర్పంచ్ బత్తిని తిరుపతిరావు , జగన్నాథపు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తాత్కాలిక భవనం ఏర్పాటు



**దమ్మపేట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో నూతనంగా మున్నూరు కాపు తాత్కాలిక భవనాన్ని మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేద పండితులు శ్రీశ్రీశ్రీ విజయ్ మారుతి శర్మను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ మారుతి శర్మమరియు మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ ఈ భవనానికి స్థలాన్ని ఇచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు చిన్న శెట్టి యుగంధర్ మాట్లాడుతూ ఈ స్థలాన్ని మా నాన్నగారైన చిన్న శెట్టి రంగయ్య చిన్న శెట్టి పవన్ కుమార్ జ్ఞాపకార్థం మా ముగ్గురు అన్నదమ్ములు చిన్న శెట్టి సత్యనారాయణ చిన్న శెట్టి కోటేశ్వరరావు చిన్న శెట్టి యుగంధర్ కాపు భవనానికి ఈ స్థలాన్ని అందజేయడం జరిగిందని వారు తెలియజేశారు అదే విధంగా మున్నూరు కాపు కులస్తులు మున్నూరు కాపు సర్టిఫికెట్లు కావాలి అంటే సంఘాన్ని సంప్రదించవలసినదిగా ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని అలాగే రాబోయే రోజుల్లో సంఘం అండదండలతో పక్కా భవనాన్ని ఏర్పాటు చేసి కాపు కులస్తుల కార్యక్రమాలకి వినియోగించుకోవడానికి ఈ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో దమ్మపేట గ్రామానికి బొడ్డు రాయి ప్రతిష్టించాలని దీనికి దాతలు సహకారం అందించాలని వేద పండితులు విజయ మారుతి శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానంతరం స్థలదాత అయిన చిన్న శెట్టి సత్యనారాయణ విజయ మారుతి శర్మ శాలవతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు చిన్న శెట్టి సత్యనారాయణ పగడాల రాంబాబు చెవ్వ వెంకట్ చిన్నశెట్టి చిట్టిబాబు చిన్న శెట్టి అప్పారావు చిన్న శెట్టి గోపి మీసాల సూరిబాబు ఏలూరు సత్తిబాబు పుల్లారావు శశి చిన్నశెట్టి రమేష్ మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

## – మండలాభివృద్ధికి 3.15 కోట్ల రూపాయలు డిఎంఎఫ్‌టి నిధులు మంజూరు

10

**తల్లాడ, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):**
తల్లాడ మండలానికి 3.15 కోట్ల రూపాయలు ( డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) డిఎంఎఫ్ టి నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయంలోసమావేశమై నిధులు మంజూరు పట్ల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు..



ఈ నిధులను కమ్యూనిటీ హాలుల నిర్మాణం కొరకు క్రింద చూపించిన గ్రామా పంచాయతీలలో నిర్మాణాలు చేపట్టనున్నారు అని తెలిపారు

గొల్లగూడెం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు..

పినపాక గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

పినపాక గ్రామపంచాయతీ బీసీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

నారాయణపురం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

మల్లవరం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

అన్నారుగూడెం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..15.0 లక్షల రూపాయలు

కల కొడిమ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

ముద్దునూరు గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

కుర్నవల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

నూతనకల్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

మిట్టపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

తల్లాడ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం..25.0 లక్షల రూపాయలు

ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ వీరమోహన రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, ఎంపీడీవో రవీంద్రారెడ్డి,ఏఈ అశోక్,ఈవో,ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు,బద్దం కోటిరెడ్డి,వజ్రాల రామిరెడ్డి, జివిఆర్ తదితరులు సమావేశానికి హాజరై ఎమ్మెల్యే వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు....

# ఎస్సీ, బీసీ బలహీన వర్గాలు ఏకం కావాలి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :**
తిరుమలా య పాలెం మండలం లోని రఘునాథ పాలెం గ్రామం లో గురువారం రాత్రి యూనిటీ ఆఫ్ మాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. అట్టి సమావేశానికి గ్రామం లోని మాల సోదరులు అందరు హాజరు అయ్యారు ఆ సమావేశానికి యూనిట్ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి శ్రీ గుమ్మడి కనకరాజు మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు మరియు మండల కమటీ సభ్యులు హాజయ్యారు. గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాలు ఐక్యం కావాలని కోరారు యూనిటీ ఆఫ్ మాల ఏర్పాటు గురించి మరియు ప్రభుత్వ పథకాలులబ్ది పొందే క్రమంలో మన మాల సోదరుల వెనుకబాటు విషయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మరియు మన వెనుక తరాల వారికి మన పిల్లలు కావచ్చు లేదా వారి పిల్లలు కావచ్చు వారికి పొంచి ఉన్న ఇ బ్బందులను మనం అందరం కలిసి యూనిటీ గా ఉన్నప్పుడే ఎ లాంటి ఇబ్బందుల నైనా ఎదుర్కొగలం అని బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగ హక్కులను అందరూ ఉపయోగించుకోవాలని చెప్పినారు కార్య క్రమం చివరిలో యూనిటీ ఆఫ్ మాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి కూడా చెప్పినారు. మన సోదరులు సభ్యత్వం కూడ కొందరు ఆ కార్య క్రమం లో నే తీసుకోవడం జరిగినది. ఇట్టి సమావేశానికి గ్రామ సర్పంచ్ నీరుడు. దేవ భా గ్యమ్మ లక్ష్మి



నరసయ్యా నీరుడు రాములు నీరు డు మల్లయ్య యాలమద్రి నాగయ్య కమళ్ళ శ్రీను యలమ ద్రి వెంకటేష్ ఎన్న మళ్ళ సాయి నీరుదు మల్లయ్య నీరు డు మల్లయ్య నీరు డు ధన రాజు నీరు డు భాస్కర్ మండల కార్యదర్శి యల మద్రి ఆంజనేయులు దమళ్ళ సుధాకర్ సంకీ దేవ సుందరం మరియు పెద్దలు అందరూ హాజరు అయ్యారు .

# మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):**
మండల పరిధిలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శుక్రవారం పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లక్ష్మీపురం గ్రామంలో : లక్ష్మీపురంగ్రామపంచాయతీలో ఈజీఎస్ గ్రాంట్ నుండి సుమారు 10 లక్షల రూపాయల విలువతో కూడిన వ్యయంతో గ్రామాభివృద్ధికి గ్రామాల్లో రోడ్ల నిర్మాణం కొరకు శుక్రవారం పూజా కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాలలో సుమగ్రాభివృద్ధి చెందటమే ద్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మల్సూర్ తండా



గ్రామపంచాయతీలో : మాల్సూర్ తండా గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ మాలోతు కళ్యాణి స్థానిక నాయకుల చేత నిర్వహించబడుతున్న సంయుక్త ఆధ్యాత్మిక దేవాలయాల (రామాలయం,భక్తాంజనేయ, ముత్యాలమ్మ..తదితర దేవాలయాల) ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై స్వామివారి ఆశీస్సులు వేద పండితుల ద్వారా అందుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆ దేవుని వేడుకున్నారు గ్రామ ప్రజలకు ఆలయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ వీర మోహనరెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,లక్ష్మీపురం, మల్సూర్ తండా గ్రామాల సర్పంచ్ లు ఓబుల సీతారామిరెడ్డి,మాలోతు కళ్యాణి,ఉప సర్పంచ్ ముత్తారెడ్డి,బాలచౌరి,రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# బీజేపీ, బీఆర్ఎస్ దుర్మార్గపు పాలనను అంతమొందించాలి

## – తల్లాడలో హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

**తల్లాడ, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :**



కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న దుర్మార్గపు పాలనను ప్రజలంతా ఐక్యతగా ఉండి అంతమొందించాలని రాష్ట్ర మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా తల్లాడలో సంభాని హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ లో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చి వాటి అమలు చేయటంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అనంతరం తల్లాడ పట్టణంలో ఇంటింటికి తిరిగి పార్టీ స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు కిరణ్, మజార్, రాఘవ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునాథపాలెంలో ప్రజా గోస–బిజెపి భరోసా

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ప్రజా గోష బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజక వర్గం తిరుమలాయ పాలెం మండలం రఘునాథపాలెం గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ర్ యస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలు దళితులకు మూడేకరాల భూమి, దళిత బంధు, రైతులకు 24 గంటల కరంట్, పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులు ఉచిత ఎరువులు మొదలైన వాటిని అమలుచేయడం లో కేసీర్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్ రావు గారు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ,బూత్ అధ్యక్షులు మట్టపల్లి భద్రయ్య, మల్లారెడ్డి మరియు పెద్ద సంఖ్యలోమహిళలు,రైతులు, యువకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతాలు, అన్నప్రాసన వేడుకలు



**తల్లాడ, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):**తల్లాడ మండలం అన్నారుగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్కిల్ సెక్టార్ పరిధి సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రతి వివాహిత పేరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి నెలలు నిండినది మొదలుకుని ఆశా కార్యకర్తల సహకారంతో తప్పని సరిగిన పరిధి అంగన్వాడీ ఉపాధ్యాయురాలీ సేవలు సలహాలు చుచనలు పాటించి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలౌటూ గర్భిణీ బాలింతల చిన్నారుల తల్లులకు తీసుకోవలసిన ఆహారం పాటించ వలసిన జాగ్రత్తలుపై పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించి శ్రీమంతాలు అన్నప్రశ్న కార్యక్రమాలూ ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు ఉపాధ్యాయురాలు ఆర్ సైదమ్మ సహాయకురాలు రాజేశ్వరి,రేణుకా, శిరీష శ్రావణి కల్పనా,ప్రసన్న,కళావతి,రాములమ్మ రాహేలు, మరియమ్మ, కిషోరీ బాలికలు చిన్నారులు గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొని సలహాలు సూచనలు అందించిన సూపర్ వైజర్ కీ ధన్యవాదాలు తెలిపారు.

# పొంగులేటిని విమర్శించే స్థాయి లేదు

**– చిల్లర మంటల మానుకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారు – ప్రతిఘటనకు సిద్ధమే పొంగులేటి వర్గీయులు**



**కారేపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉమా శంకర్ కు లేదని చిల్లర మాటలు మానుకోకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారని సింగరేణి మండలం పొంగులేటి వర్గీయులు నర్సింగ్ శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవుల నాయక్, అజ్మీర్ నరేష్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల వైయస్సార్ గార్డెన్ లో శుక్రవారం పొంగులేటి వర్గీయులు విలేకరుల సమావేశం నిర్వహించారు. పొంగులేటి వర్గీయులు మల్లెల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పెరుగుతున్న జనాదరణను చూసి తట్టుకోలేక టిఆర్ఎస్ నేతలు తమ అక్కసు వెలుబుచ్చుతున్నారన్నారు. కారేపల్లి లో గురువారం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉమాశంకర్ ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పారదర్శక రాజకీయాలకు మేము సిద్ధంగా ఉంటామని కుటిల కుతంత్ర రాజకీయాలు చేసేది నీవని కోట మైసమ్మ తల్లి దేవాలయం కు వచ్చి ప్రమాణం చేద్దాం సిద్ధంగా ఉంటావని తెలిపారు. నీ స్థాయి మరిచి మాట్లాడుతున్నావని విమర్శించారు. పొంగులేటి ఎంపీ తో పాటు మూడు ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకొని ఉమ్మడి జిల్లాల అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరారని అవమానాలు భరించలేకనే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని నేడు జనాల్లోకి వచ్చినట్లు తెలిపారు. పొంగులేటి వెనకాల ప్రజా సైన్యం ఉందని గుర్తుంచుకోవాలని అన్నారు. రాజకీయపరంగా విమర్శలు చేసుకోవచ్చని వ్యక్తిగత దూషణలకు పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. 2014 2018లో ఉమ్మడి జిల్లాల్లో టిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఏంటో అందరికీ తెలుసునని గుర్తు చేశారు. నేడు ఎమ్మెల్యే చుట్టూ ఉన్న నాయకులు గతంలో ఇండిపెండెంట్గా పోటీ చేసినప్పుడు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. కేవలం స్వార్థం కోసం ఎమ్మెల్యేని ఉపయోగించుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ కష్టాలలో మమేకమై సహాయ సహకారాలు అందిస్తున్న పొంగులేటిని అనే స్థాయి నీకు ఎక్కడుందన్నారు. మా సహకారంతోనే ఇండిపెండెంట్గా గెలిపించుకునే క్రమంలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి లావుడియా రాములు నాయక్ కు మద్దతు తెలిపి గెలిపించామన్నారు. మా కష్టార్జితంతోనే ఎమ్మెల్యే గెలిచాడని ఈ విషయం గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో గూగుల్ శ్రీను నాయక్, ఎండి అనీఫ్, ఈశ్వరి నందరాజు, ఘనపారపు లక్ష్మీనారాయణ, లింగయ్య, సైదులు, ఆదెర్ల ఉపేందర్, మజీద్ పాషా తదితరులు పాల్గొన్నారు .

# క్లరికల్ పోస్టులకు సీనియారిటీ ఆధారంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**– జనరల్ మేనేజర్ రమేష్‌కు క్లరికల్ సిబ్బంది వినతి**



**సింగరేణి కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** శుక్రవారం నాడు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ రమేశ్ కు క్లరికల్ సిబ్బంది వెబ్ కౌన్సిలింగ్ నిర్వహణ కొరకు వినతి పత్రాన్ని సమర్పించారు.కొత్తగా నియమించబోయే 141 జూనియర్ అస్సిస్టెంట్ ఖాళీలతో పాటు కోర్టు ఆదేశాల అనుసారం నియమించబడిన 22 మంది క్లరికల్ పోస్టులకు మొత్తం 163 ఖాళీలని సీనియారిటీ ఆధారముగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. నూతనంగా చేపట్టబోయే క్లరికల్ ఖాళీల భర్తీ ప్రక్రియకు ముందే సీనియర్ క్లరికల్ వారికి అవకాశం కల్పించాలని అన్నారు.ఈ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ యొక్క విషయం పై యజమాన్యం తో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# రాజ్యాధికారం దిశగా పనిచేయాలి

**– గౌడ సంఘం – బోనమెత్తిన గౌడ సంఘం మహిళలు**



**కారేపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని గౌడ సంఘం వక్తలు పేర్కొన్నారు. కారేపల్లికి చెందిన కాస గాని నవాబు, లక్ష్మి దంపతుల కుమారులు కాసగాని శ్రీనివాస్, ఉపేందర్లు గౌడ సంఘ ఇలవేల్పు అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని దాతలుగా ఇవ్వటంతో శుక్రవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్లో గౌడ సంఘం పెద్దలు ఆవిష్కరించారు. తెలంగాణ సాధించటం లో, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పనిచేసి జైలుకు వెళ్ళింది గౌడ సంఘ నేతలే అని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో అందరూ ఐక్యంగా పనిచేయాలని తెలిపారు. పాపన్న పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సంఘ సంక్షేమ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంబిస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్క గౌడ యువత చరిత్రలు సృష్టించే విధంగా ఎదగాలన్నారు.**దాతలకు సన్మానం :** రూ. వేలు ఖర్చు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని అందించిన కాసగాని కుటుంబ సభ్యులను సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు.

# పోడు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలి : సీపీఎం




**కరకగూడెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** పోడు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇవ్వాలని మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ధర్నా ను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు మాట్లాడుతూ కరకగూడెం మండలంలోని 16 గ్రామపంచాయతీ పరిధిలో సాగు చేస్తున్న అందరకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు దరఖాస్తులు పెట్టిన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని మొక్కలు నాటిన భూములను తక్షణమే రైతులకు స్వాధీనపరిచి సర్వే చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో అందరికీ పట్టాలిస్తామని తీర్మానం చేయాలని అసెంబ్లీ సమావేశంలో ఆమోదం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే రానున్న కాలంలో మరిన్ని ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు అదే విధంగా ఫారెస్ట్ పోలీస్ అధికారులు పెట్టిన అక్రమ కేసులను కూడా వెంటనే ఎత్తివేయాలని సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో చర్ప సత్యం, ఊకే నరసింహారావు, శంకరయ్య, పుల్లయ్య, సమ్మయ్య,పాయం నరేందర్, గొగ్గలి నరేష్, తదితరులు పాల్గొన్నారు

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్ బోయినపల్లి సుధాకర్‌రావు



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** మండల పరిధిలోని భీముడు గూడెం పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు కంటి వెలుగు కార్యక్రమం వరం లాంటిదని, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, సర్పంచ్ మడకం వెంకటమ్మ, హెచ్ఎస్ బానోత్ నాగేశ్వరరావు, శ్రీకాంత్ ఆశా వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులన్నీ కేంద్రానివే...

**– పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు**



**కల్లూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరిట ఖర్చు చేస్తున్న నిధుల్లో 80 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నవేనని శక్తి కేంద్ర సంఘాల పటిష్టతలో భాగంగా ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నారాయణపురం శక్తి కేంద్రం సంఘంలో ఇన్చార్జి కోటపాటి శివాజీ అధ్యక్షతన మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శక్తి కేంద్ర సంఘాల ప్రతిష్టత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ అభివృద్ధికి, కేంద్రం కేటాయించిన నిధుల గురించి ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అంశాలను కార్యకర్తలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాబోయే ముఖ్యమంత్రి బిజెపి పార్టీ నుంచి ఉంటారని, ఓట్లు వేయడానికి ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారని, ఓట్లు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈరోజు కార్యకర్తలుగా పనిచేసిన వాళ్లే రేపు ప్రజాప్రతినిధులుగా కొనసాగుతారని అన్నారు. రెండు సీట్లతో మొదలైన బిజెపి రాజకీయ ప్రస్థానం రెండుసార్లు ప్రధానమంత్రిగా దేశాన్ని పరిపాలించి మరోసారి అధికారం చేజిక్కించుకొనే దిశగా ముందుకు వెళుతుందని, అధికారానికి అతి సమీపంలో ఉన్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఉన్నారు. తెలంగాణలో బిజెపి ప్రచార కార్యక్రమం మొదలైందని, 119 నియోజకవర్గాల్లో శక్తి కేంద్ర సంఘాల పటిష్టత కార్యక్రమం ప్రారంభమైనదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులను సరాసరిగా గ్రామ పంచాయతీలకు కేటాయించి గ్రామాల్లో రోడ్లు, వీధిలైట్లు డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు, ఉపాధి హామీ పథకం ,ఉచిత గ్యాస్ వంటి సంక్షేమ పథకాల్లో 80 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులను దారి మళ్లించి, సర్పంచులను ఇబ్బందులకు గురి చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు.ఏ క్షణంలోనైనా ఎన్నికలు జరగవచ్చునని కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కరణి వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు ,సుదర్శన్ మిశ్రా, మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇవూరి నాగేశ్వరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాదుగుల చిన్న కృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కేళోత్ కృష్ణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఆనంగి నరసింహారావు, మండవ వెంకటరామిరెడ్డి ,కల్లేపల్లి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**– కేసు నమోదు**



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** మండల పరిధిలోని రావికంపాడు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి అయిదుగురు వ్యక్తులపు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సు గొల్లపల్లి విజయలక్ష్మి శుక్రవారం తెలిపాడు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేయగా అయిదుగురు వ్యక్తులతో పాటు, వారి నుండి రూ.3వేలు నగదు, పేకలను స్వాధీన పర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సు మాట్లాడుతూ... గ్రామాల్లో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తెచ్చింది ఈ నాలుగు లేబర్ కోడ్స్ వలన గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా కుట్ర చేసి ఎంతో కాలం నుండి కనీస వేతనము 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకు 178 రూపాయల చొప్పున నెలకు నాలుగువేల 628 రూపాయలు గా కనీస వేతనం నిర్ణయించి నాలుగు లేబర్ కోడ్స్ తో పిఎఫ్ ఈఎస్ఐ తదితర కార్మిక చట్టాలు సంక్షేమానికి నోచుకోని దుస్థితికి కార్మికులు ఆమడ దూరంలో నెట్టి వేయబడ్డారు గ్రామపంచాయతీ సిబ్బందిలో అత్యధికులు దళితులు గిరిజనులు బలహీనవర్గాలకు చెందిన పేదలు పాలకులు మారిన వీరి బతుకులు మాత్రం మారడం లేదు 76 ఏళ్ల స్వతంత్రంలో నిర్లక్ష్యము నిరాధారణకు గురైన వారు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్వహించాలని సుదీర్ఘకాలం పోరాటం చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా జీవో నెంబర్ 51 ని విడుద ల చేసి 500 జనాభా కు ఒక కార్మికుడు చొప్పున లెక్కించి వేతనాన్ని 8500గా నిర్ణయించి అదనంగా ఉన్న కార్మికులకు ఎలాంటి వేతనాలు చెల్లించడం లేదు ఒక కార్మికునికి ఇచ్చే వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటున్నారు ఫలితంగా 3,500 నుండి 4,500 మాత్రమే వేతనాలు పొందుతున్నారు ఇది చాలా దారుణమైనటువంటి విషయంగా పరిగణిస్తున్నా ము ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనం నెల 26,000 నిర్ణయించాలని ఆలోపు ము న్సిపల్ కార్మికులకు వస్తున్నట్టుగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా వేతనాలు పెంచే జీవో నెంబరు 60 ప్రకారం చెల్లించాలని స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ



గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పాదయాత్ర చేపట్టారుకేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**కనీస వేతనం నెల 26 వేల రూపాయలు నిర్ణయించాలి**

జీవో నెంబర్ 60 ప్రకారం పరిశుద్ధ కార్మికులకు 15,600 నారో వారు బిల్ కలెక్టర్లకు 19500 కంప్యూటర్ ఆపరేటర్లకు 22,750 వేతనాలు చెల్లించాలియాక్టు 2/94 ను రద్దు చేసి పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలి,కారోబారు బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలిజీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలిపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలి పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలి పంచాయతీ కార్మికులకు దళిత బంధు పథకాన్ని అమలు చేయాలి తదితర డిమాండ్స్ తో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఈ పాదయాత్ర 28వ తారీకు ఇందిరాపార్క్ చేరుకుంటుందని భారీ ఎత్తున గ్రామపంచాయతీ కార్మికులు హాజరుకావాలని సిఐటి జిల్లా నాయకులు వసపొంగు వీరన్న పిలుపునిచ్చారు

# వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :**



మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామం లో వీరబోయిన పుల్లారావు దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వస్త్రాలను అందజేసి వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బానోత్ భీముడు, వీరబోయిన వెంకటేశ్వర్లు, చెరుకూరి రవి, కాటం రాజు, ఇనపనూరు రాంబాబు, వీరబోయిన ఆదినారాయణ, పెద్దరపు నాగరాజు, వీరబోయిన బాలాజీ, గాలం వల్రాజు, పామటి గోపాలరావు, అట్లా వెంకటేశ్వర్లు, చల్ల రమేష్, అజీమ్,సుభాని, యాదల వెంకన్న, సంక కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహితపై అత్యాచార యత్నం

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** వివాహిత పై అత్యాచారం యత్నం జరిగిన సంఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాకరవాయి గ్రామంలో ఓ మహిళ గేదెలను తోలుకొని చేను వద్దకు ఒంటరిగా వెళుతుండగా మార్గమధ్యలో కాకరవాయి గ్రామానికి చెందిన వీరబోయిన మధు అనే వ్యక్తి ఆమె చేయి పట్టుకొని గుంజు తుండగా ఆమె అతని నెట్టివేసి కేకలు వేయడంతో పరారయ్యాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు తిరుమలయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వరాల శ్రీనివాస్ తెలిపారు.

# రేపటి ప్రపంచాన్ని ఏలేది నేటి విద్యార్థులే

**– తెలంగాణ రాష్ట్ర ఇన్కంటాక్స్ కమీషనర్ లావుడియా జీవన్ లాల్**
**– గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన జీవన్ లాల్**
**– రెసిడెన్షియల్ పాఠశాలలు కమ్యునల్ సిస్టం ను నేర్పుతాయి**
**– 'ఐ యాం సన్ ఆఫ్ కానిస్టేబుల్'**
**– జీవన్ లాల్ (ఐఆర్ఎస్) ఇన్స్పిరేషనల్ స్పీచ్**




**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి) :** రేపటి ప్రపంచాన్ని ఏలేది నేటి విద్యార్థులేనని తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ విద్యార్థినులకు స్పూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందించారు. శుక్రవారం జూలూరుపాడు మండల పరిధిలోని పడమటి నర్సాపురం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో కెమిస్ట్రీ ప్రొఫెసర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జీవన్ లాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సమాజంలో చదువు అనేది విజ్ఞానం నేర్పుతుందని విజ్ఞానం మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, మనం ప్రస్తుతం గొప్ప వారిగా చెప్పుకునే మన ముందు తరం మేధావులంతా చదువులో రాణించి మనకు మార్గదర్శకులుగా ఉన్నారని జీవన్ లాల్ గుర్తు చేశారు.

**విద్యార్థి దశ ఒక మరపురాని ఘట్టం.....**

విద్యార్థి దశ అనేది, ఒక మరపురాని ఘట్టం అని ప్రతి విద్యార్థి జీవితంలో విద్యార్థి దశ బ్రతికినంత కాలం గుర్తుండిపోయే మరపురాని అనుభూతులను మిగులుస్తుందని జీవన్ లాల్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలలో చదువు విద్యార్థి దశలో వందల వేల మంది స్నేహితులను ఇస్తుందని, సామాజికపరంగా మనం ఆలోచనలతో ముందుకు సాగడానికి ఈ స్నేహాలు ఈ చదువులు ఎంతగానో దోహదపడతాయని జీవన్ లాల్ తెలిపారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ విలువైన సమయాన్ని చదువు నేర్చుకునేందుకే కేటాయించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, గ్రామానికి, దేశానికే వన్నె తెచ్చే విధంగా చదువుకోవాలని జీవన్ లాల్ విద్యార్థులకు ఉద్బోధించారు. 'ఐ యాం సన్నాఫ్ కానిస్టేబుల్' ... వందల మంది విద్యార్థులు, గీతం యూనివర్సిటీకి చెందిన సైంటిస్టు, ప్రొఫెసర్ లు ఆశ్రమ పాఠశాల బోధన సిబ్బంది సమక్షంలో తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ 'ఐయాం సన్నాఫ్ కానిస్టేబుల్'అంటూ చెప్పడంతో హర్షధ్వానాలు మిన్నంటాయి. తన తండ్రి ప్రస్తుత వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ కానిస్టేబుల్ గా పని చేశారని ఆ సమయంలో తమను చదివించేందుకు స్తోమత ఉన్నప్పటికీ, తమను తమ ఉన్నతిని ఆశించి రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారని, అప్పటినుండి కష్టపడి చదివి, దేశంలో సివిల్ సర్వీసెస్ లో భాగమైన ఐఆర్ఎస్ అధికారిగా పదవిని చేపట్టి ప్రస్తుతం తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ గా మీ ముందుకు వచ్చానంటూ హర్షధ్వానాల మధ్య జీవన్ లాల్ తెలిపారు. ఇక్కడ విద్యనభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడి చదివితే తనలా సివిల్ సర్వీసెస్ లో గాని అంతకంటే ఎక్కువ స్థాయిని చేరుకోవడం కష్టమైన పనేమీ కాదని జీవన్ లాల్ స్పూర్తిదాయకంగా విద్యార్థినులకు ఉద్బోధించారు.

**గీతం యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు...**

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థులకు సైన్స్ లో సృజనాత్మకతను పెంపొందించడం కోసం ప్రొఫెసర్ల ద్వారా విద్యార్థులకు పదునుపెట్టే కార్యక్రమాలను నిర్వహించడంతో గీతం యూనివర్సిటీ వారికి జీవల్లాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**3 లక్షల రూపాయల వ్యయంతో సైన్స్ ఫెయిర్ నిర్వహణ...**

గిరిజన విద్యార్థులలో సైన్స్ పట్ల, ఆసక్తి పెంచేందుకు ప్రయోగాలు ఇతర కార్యక్రమాల కోసం గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో పడమటి నరసాపురం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగిందని, కార్యక్రమం గీతం యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ గుళ్ళ రాంబాబు, డాక్టర్ బాలాజీ రావు, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం సురేంద్ర బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేష్ కుమార్ కొరారి, ఇతరుల ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు, లంబాడి జన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భూక్యా సోములు నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ లు మండల విద్యాధికారి గుగులోత్ వెంకట్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బోధన సిబ్బంది, జూలూరుపాడు సిఐ వసంత్ కుమార్, ఎంపీపీ లావుడియా సోని, జడ్పిటిసి భూక్య కళావతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నెకంటి సతీష్, నాయకులు లకావత్ గిరిబాబు, ఎల్లంకి సత్యనారాయణ, సున్న రంగారావు, రైతు సమితి అధ్యక్షులు ఎదళ్ళపల్లి వీరభద్రం, కారేపల్లి నాయకులు అజ్మీర వీరన్న, ఉమా శంకర్, సర్పంచులు ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేము పిల్లలతో సరదాగా పని చేపిస్తాం

**– భట్టుపల్లి హెచ్ఎం..**




**కరకగూడెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు పిల్లల తో పనులు చేపిస్తున్నారు. విద్యా బుద్ధులు నేర్పించాల్సిన పంతులు పాఠశాలలో పనులు చేపిస్తున్నారు. మన ఊరి మనబడి కార్యక్రమంలో పాఠశాలను అందంగా తయారు చేస్తుండగా ఇదే అదునిక చూసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలతో గచ్చు కడిగిస్తూ ఆవరణంలో ఉన్న టైల్స్ పై వాటర్ పట్టిస్తూ చదువుకున్న చదువుకోవాల్సిన పిల్లలతో పనులు చేపిస్తున్నారు అటువైపు వెళుతున్న పత్రిక మిత్రులు పిల్లలతో పని చేపిస్తున్నారు ఏంటి మేడం అని చరవని లో అడగగా పిల్లలతో సరదాగా మేము పనులు చేపిస్తాం , అని సమాధానం ఇచ్చారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు ఈ విధంగా పనులు చేపిస్తుండడం విద్యార్థి తల్లిదండ్రులు మేము మా ఇంట్లో చేపించని పనులు పాఠశాలలో పనులు చేర్పించడం ఏంటని అంటున్నారు. ఈ విషయమై సంబంధిత ఎంఈఓ విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

# సేవలందించిన వారిని నిర్వాసితులను చేస్తారా

**– కూల్చివేత నిర్ణయాన్ని సింగరేణి యాజమాన్యం వెనక్కు తీసుకోవాలి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి) :** సుదీర్ఘ కాలంపాటు సింగరేణి సంస్థకు సేవలందించి పదవి విరమణ పొందిన మాజీ కార్మికులను, సంస్థపై పరోక్షంగా ఆధారపడిన పేదలను నిర్వాసితులను చేయడం సింగరేణి యాజమాన్యానికి తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని బర్మా క్యాంపు ఏరియాలో మాజీ కార్మికులు, ఇతర నిరుపేదను నివాసముంటున్న క్వార్టర్లను, ఇదే ఏరియాలో సొంతగా నిర్మించుకున్న ఇండ్లను సింగరేణి యాజమాన్యం కూల్చివేతకు పూనుకోవడంపై అయన స్పందిస్తూ శుక్రవారం స్థానిక శేషగిరిభవన్ నందు అయన మాట్లాడారు. సింగరేణి పుట్టుక నాటినుంచి సంస్థలో పనిచేసిన వందలాది మంది మాజీ కార్మికులు, సంస్థపై పరోక్షంగా ఆధారపడిన కుటుంబాలు, మాజీ కార్మికుల వారసులు బర్మా క్యాంపు ప్రాంతంలో నివసిసుతున్నారని, ఈ ప్రాంతంపై మక్కువ పెంచుకొని వేరే ప్రాంతాలకు వలస వెళ్లలేక సంస్థ నిర్మించిన క్వార్టర్లలో నివసిస్తున్నారని, ఇదే ప్రాంతంలో కొందరు ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారని, వీరిని ఖాళీ చేయించే చర్యలకు యాజమాన్యం పూనుకుందన్నారు. ఈ క్వార్టర్లు, బర్మా క్యాంపు స్థలాలను సింగరేణి సంస్థకు అవసరంలేనప్పటికీ కక్ష సాధింపుగా క్వార్టర్లను, ఈ ప్రాంతంలోని పేదల స్థిర నివాసాలను కూల్చివేతను నిలుపుదల చేయాలనీ, లేని పక్షంలో బాధితులను సమీకరించి సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మిర్చి దళారిని విద్యుత్ స్తంభానికి కట్టేసిన రైతులు

## – మూడేళ్ళుగా డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న మిర్చి వ్యాపారి

## – సుజాతనగర్ ప్రధాన సెంటర్‌లో సంచలనం

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి) :** ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతు పంటను మాయ మాటలతో మింగేసిన మోసగాడు. పండించిన పంటను నాకు ఇవ్వండి ఇట్టే పైసలు కొట్టేస్తాం అంటూ నమ్మబలికి పంటను చేదిక్కించుకొని పైసలు ఇవ్వకుండా అనుభవించు రాజా అంటూ విలాస జీవితాన్ని గడుపుతున్న ఓ ప్రబుద్ధుడి తతంగం ఇది. అసలే గిట్టుబాటు ధర లేక పీకల్లోతు అప్పుల్లో కొట్టుమిట్టాడుతున్న రైతన్నలకు పంట చేతి కందిస్తే ఎక్కువ డబ్బులు ఇస్తానంటూ ఓ దళారి దర్జాగా మోసం చేసిన సంఘటన ఇది. పంటను చేజిక్కించుకొని పలాయనం చిత్తగించి పైసలు ఇవ్వకుండా తిరుగుతున్న ఆ ప్రబుద్ధున్ని రైతులే స్వయంగా పట్టుకున్నారు. మూడేళ్ళు గడిచినా రైతులకు ఇవ్వాల్సిన పంట డబ్బులు ఇవ్వకుండా, సాకులు చూపెడుతూ సరదా సంబరాలుతో మునిగి తేలుతున్న ఈ మోసగాడిని విద్యుత్ స్తంభానికి కట్టేసి అందరూ చూస్తుండగా, రైతులు నిరసన వ్యక్తం చేస్తూ అతగాడిని విద్యుత్ స్థంభానికి కట్టేసారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల నడిబొడ్డున రైతులను మోసగిస్తున్న కేటుగాడిని విద్యుత్ స్తంభానికి కట్టేసి డబ్బులు ఇస్తావా! చస్తావా అంటూ హెచ్చరించిన సంఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల్లోకెళితే... జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన భూక్య శివమణి అనే దళారి సుజాతనగర్ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులు ఇస్లావత్ రాజు, గుగులోతు రమ, భూక్య నాగలకు మూడేళ్ల క్రితం వారు పండించిన మిర్చి పంటను ఎక్కువ డబ్బులకు ఆశ చూపి ఆ పంటను తీసుకెళ్లిన దళారి శివమణి ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకుండా రేపు మాపంటూ తిప్పుకుంటున్నాడు. ఇటీవల కాలంలో తన తండ్రి కరోనా తో మరణించినప్పటికీ ఎంత ప్రాధేయపడినప్పటికీ, దళారి శివమణి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరిగాడని వాపోయారు. శుక్రవారం దళారి శివమణి సుజాతనగర్ లో తిరుగుతుండగా విషయం తెలుసుకున్న రైతులు ఆ ప్రాంతానికి హుటాహుటిన వచ్చి దళారి శివమణిని పట్టుకొని చూస్తుండగానే రోడ్డు పక్కన విద్యుత్ స్తంభానికి కట్టేసి నిరసన వ్యక్తం చేశారు. తాము ఎంతో కష్టపడి పండించిన



పంటను తీసుకెళ్లడమే కాకుండా మూడేళ్లుగా గడుస్తున్నప్పటికీ ఇంతవరకు చిల్లి గవ్వ కూడా చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్న దళారిని తక్షణమే శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. డబ్బులు ఇస్తావా ! చస్తావా అంటూ హెచ్చరించారు. సుజాతనగర్ ప్రధాన సెంటర్లో దళారుని విద్యుత్ స్తంభానికి కట్టేయడంతో పెద్ద ఎత్తున జనం గుమిగూడారు. రైతును ఎలా మోసం చేయాలనిపించింది.. రైతుల ఉసురు తగలక మానదు అంటూ చూపరులు కూడా ఆ దళారిని తిడుతూ శాపనార్థాలు పెట్టారు. సమాచారం తెలుసుకున్న సుజాతనగర్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ స్తంభానికి కట్టి వేయబడిన దళారి శివమణి విడిపించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ప్రబుద్ధుడు ప్రతి ఏటా ఏదో ఒక ప్రాంతంలో ఇలాగనే మోసాలకు పాల్పడతారని అందరూ చర్చించుకోవడం విశేషం. పోలీసులు గానీ అధికారులు గానీ ఏ మేరకు దళారిపై చర్యలు తీసుకుని సంబంధిత బాధిత రైతులకు ఎలాంటి న్యాయం చేస్తారనేది వేచి చూడాల్సిందే.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం రూ. 40 వేలు వితరణ

**కల్లూరు టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉత్తమ ఫలితాల కొరకు 40 రోజులపాటు స్నాక్స్ ,ఉప్మా టిఫిన్ అందించేందుకు క్రిసెంట్ ఫార్మా సూటికల్ అధినేత జానీ మియా 40 రోజులు పాటు 40000 రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాధవరావు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మాధవరావు విద్యార్థులకు అల్పాహారానికి ఆర్థిక సహాయం చేసిన జాన్మీయాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చంద్రరావు కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్లకు సహకరిస్తున్న ఉపాధ్యాయులు కు ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు.ఈ కార్యక్రమంలో పి ఇ టీ వీరరాఘవయ్య,మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మధిర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** జనహృదయనేత పొంగులేటి విశ్వాసపాత్రుడు ,మంచితనానికి మారుపేరు తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో కేకు కట్ చేసి పండ్లు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట రాంబాబు ,లాయర్ చావలి రామరాజు, ఎర్రగుంట లక్ష్మి రమేష్ , తాండ్ర తిరుమలరావు, నల్లబోతుల నరసింహారావు, దోర్నాల సంతోష్, రత్నబాబు ,అల్లాడి లాలు ,తమ్మిశెట్టి బాలకృష్ణ ,కంభంపాటి సురేష్, ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల రామకృష్ణ ,జ్యోతి ఆర్కే, సుదర్శన్, పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** సత్తుపల్లి నియోజక వర్గం , వేంసూరు మండలం లోని కందుకూరి గ్రామంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి సౌజన్యంతో కందుకూరి గ్రామంలో నిర్మించనున్న బండి సోమకాంతం జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధిగ్రస్తులకు అత్యవసర కిట్టు పంపిణీ



**మధిర టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** మధిర మున్సి పాలిటీ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నందు బోధకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులకు అత్యవసర కిట్టు ఒక బకెట్, టవల్, సబ్బు ఆయింట్మెంట్ 11 వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీ హెచ్ ఎన్ పద్మావతి, హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి, ఏఎన్ఎం విజయ్ కుమారి, అంగన్వాడీ టీచర్ నిర్మల ,ఆశాలు సమీప సుజాత పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

### – పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి – డాక్టర్ మధు.



**కరకగూడెం:** కరకగూడెం మండలం చిరు మల్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో మలేరియా పాజిటివ్ రావడంతో ప్రభుత్వ వైద్యాధి కారి డాక్టర్ మధు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలోని వంటశాల, పిల్లలు పండుకునే గదులు, మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు జ్వరం ఉన్నవారికి రక్త నమూనాలను సేకరించి పరీక్షించారు పిల్లలందరికీ మందులు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ మధు మాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వ లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు జగన్ కు సూచించారు. పిల్లలకు దోమలు కుట్టకుండా దోమతెరలు విధిగా వాడాలని, దోమల మందు వాడాలని ఆయన అన్నారు. ఈ మలేరియా వైద్యాధికారి లింగ్య నాయక్ ,కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ వైద్య సిబ్బంది భద్రమ్మ, కృష్ణ, నరసింహారావు, కరకగూడెం ఎస్సై జీవన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పండిట్, పిఇటిలకు ప్రమోషన్లు ఇవ్వాలి



**మధిర :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో ప్రస్తుతం చేపడుతున్న ప్రమోషన్లలో లాంగ్వేజ్ పండిట్లు మరియు పీఈటీలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని మాటూరు ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ వేము రాములు హిందీ పండిట్ పి లక్ష్మి పిఈటి రమాదేవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రస్తుత ప్రమోషన్లలో అవకాశం కల్పించని కారణం చేత ఈ నెల మొదటి తారీకు నుంచి 9,10 తరగతులు బోధించకుండా నిరసన తెలియజేస్తున్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లు బోధించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా గ్రేడ్ 2 పండితులచే బోధన చేస్తూ వారి శ్రమను దోచుకుంటూ గత 20 సంవత్సరాలుగా అన్యాయానికి గురి చేస్తున్నారు. చాలామంది ప్రమోషన్ లేకుండానే రిటైర్ అవుతూ వస్తున్నారు.తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలోనే తెలుగు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# ఇల్లందు సింగరేణి జెకేపై ఓసి ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

**– శనివారం జెకె 5 ఓసి ఫిట్ మీటింగ్లో పాల్గొననున్న పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి**
**– కార్మిక సంఘాలకు అతీతంగా ఫిట్ మీటింగ్లో కార్మికులు పాల్గొనాలి**
**– ఐఎన్టియుసీ ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం**



**ఇల్లందు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : ఇల్లందు పట్టణ పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్ నాయక్ .కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వరరావు. ఇల్లందు బొగ్గు గని కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం. లు పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గెలిచిన అనంతరం ఉద్యోగాలు ఇస్తామని బొగ్గు బాయిలు కాపాడుతామని స్టేజీలపై ప్రగల్భాలు పరికారి తప్ప ఇప్పటివరకు ఏ ఒక్క కార్మికుడికి ఒరిగిందేమీ లేదని నిందించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా శనివారం ఉదయం 7 గంటలకు జే కే ఓ సి ఫిట్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నారని కార్మికులు యూనియన్లకు అతీతంగా పాల్గొని సింగరేణి సంస్థను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడానికి ముందడుగు వేయాలని కార్మికులలోకానికి పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ఏర్పాటైన మరుక్షణం సింగరేణికి ప్రత్యేక నిధులను సమకూర్చి సింగరేణి సంస్థలు లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రత్యేకమైన కార్యాచరణను రూపొందించామని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఇసుక రకరకాల ప్రైవేట్ కార్యక్రమాలను సింగరేణి యాజమాన్యం ద్వారా నిర్వహించడం ఒక బొగ్గు వెలికి తీయడమే కాకుండా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం సింగరేణి అనుబంధంగా కంకర ఫ్యాక్టరీ ఇలా చెబుతూ వెళితే సంస్థను కాపాడుతూ సమస్య ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఏరియా అభివృద్ధికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు ముఖ్యంగా టీబీజీకేఎస్ అనేది గుర్తింపు సంఘంగా గెలుపొందిన టిఆర్ఎస్ పార్టీ చేతిలో కీలుబొమ్మల వ్యవహరిస్తుందని కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేకుండా ఉన్న టీబీజీకేఎస్ కార్మిక సంఘం వల్ల కార్మికులకు ఎటువంటి లాభాలు ఉండబోవని ఎద్దేవ చేశారు. శనివారం రేవంత్ రెడ్డి పాల్గొనే ఫిట్ మీటింగ్ కు ఎవరు వెళ్లొద్దని టీబీజీకేఎస్ నాయకులు కార్మికులను ప్రలోభ పెడుతున్నారని కూడా ఇంత నీచానికి ఒడి కట్టడం సరైన పద్ధతి కాదని నాయకుడి ఫిట్ మీటింగు కార్మికులకు హాజరు కాకుండా చేయడానికి ఎవరికీ అధికారం లేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ స్టేజీలపై ఎన్నో ప్రకాల్భాలు పరికి చివరికి బొగ్గు పుట్టినిల్లు అయిన ఇల్లందులో బొగ్గు గాని లేకుండా చేయడానికి కుట్రపన్నారని కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా సింగరేణి యాజమాన్యాన్ని ప్రైవేట్ పరం చేయడానికి కుయుక్తులు పన్నారని నిందించారు ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఎన్నో రకాల మినరల్స్ అందుబాటులో ఉన్నాయని వాటన్నింటిని అందుబాటులోకి తీసుకొస్తే ఈ నియోజకవర్గం సస్యశ్యామలంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుపడతాయని ముఖ్యంగా బయ్యారంలోని ఉక్కు ఫ్యాక్టరీ. మొండితోక్కులోని గ్రానైట్స్. గుండాల. మండలంలోని బొగ్గు గనిక్షేపాలు ఇలా అనేక రకాల మినరల్స్ ని అందుబాటులో ఉన్న కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బోర్వెల్స్ చేయించారు బయ్యారంలో అంతా బూడిదలో పోసిన పన్నీరు లెక్క వృధా అయిందే తప్ప కోట్ల రూపాయలు వృధా చేయటం వల్ల ఎవరికి ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు ఆ కాంట్రాక్టర్లు ఎవరైతే పొందారో వారికి మాత్రమే లాభం జరిగిందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలి







**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు శుక్రవారం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం తెలంగాణ ప్రజా కవి కళోజి నారాయణరావు కళా ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ పిండిప్రోలు గ్రామ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎంతో కృషి ఫలితంగా కళాశాల మంజూరు చేయించారని అట్టి కళాశాల చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు కళాశాల విద్యార్థులు సాంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు తిరుమలాయపాలెం కోపరేటివ్ వైస్ చైర్మన్ చామకూరి రాజు ఖమ్మం వాసవి క్లబ్ రాయల ఈశ్వరి ఎం శ్రీనివాసరావు ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి రామయ్య జీకే చంద్రమౌళి పి నారాయణరావు కె నరసింహారావు మురళి కృష్ణ బి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# పోడు భూములు రాష్ట్ర ప్రభుత్వ భిక్ష కాదు

## – వారి హక్కు మాత్రమే : గుండు శరత్



**భద్రాచలం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ పేరుతో ఆదివాసుల జీవితాల్లో చీకటి అధ్యాయానికి శ్రీకారం చుట్టారని, ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ వేదికగా చారిత్రిక తప్పిదానికి తెర లేపారని భద్రాచలం మాజీ జెడ్పిటిసి గుండు శరత్ విమర్శించారు. శుక్రవారం నాడు ఆదివాసి సంఘ ముఖ్య నాయకులతో సమావేశమై మాజీ జెడ్పిటిసి గుండు శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగు చేస్తున్న పోడు భూములు రాష్ట్ర ప్రభుత్వం భిక్ష కాదని ఆదివాసి రైతుల జన్మ హక్కు అనే విషయం గుర్తించాలని, పోడు భూముల పట్టాల కోసం షరతులు ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వం మెడల్వంచుతామని హెచ్చరించారు. ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూముల కోసం షరతులతో కూడిన ప్రకటన చేసి అందరి ప్రజా ప్రతినిధుల గిరిజనుల సంతకాలతో బూడు భూములకు పట్టాలు ఇస్తానని ప్రకటించడం హాస్యస్పదంగా ఉందని, బే షరతుగా ఆదివాసి రైతులు సాగు చేస్తున్న 11.50 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం –2005 రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఇప్పుడు మీన వేషాలు లెక్కిస్తోందని అన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కుర్చీ వేసుకొని మరీ ప్రతి గుడానికి తిరిగి పట్టాలి ఇస్తానన్న ముఖ్యమంత్రి నేడు మాటలు గారడితో షరతులతో కూడిన పట్టాలు ఇస్తానని ప్రకటించటం ఆదివాసుల మోసం చేయడమేనని అన్నారు. తన మాటల గారడీతో ఫారెస్ట్ వారి దాష్టకాలు మరిచిపోయి కేవలం గొత్తి కోయల ను బూచిగా చూపించి గూండా గిరి అని చెప్పడం ముఖ్యమంత్రి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అడవుల నరికివేత ఆదివాసుల పని కాదని తెలంగాణ ప్రభుత్వం ఫారెస్ట్ శాఖ స్మగ్లర్లతో లాలూచీపడి టేకు, జిట్రేకు విలువైన అటవీ సంపదను దోచుకుపోతుంటే నిగ విభాగాలు నిద్రపోతున్నాయా.. ప్రశ్నించారు. వంట చెరుకు కోసం వెళ్ళిన ఆదివాసులపై దాడులు చేస్తూ అటవీ రక్షణ పేరుతో కేసులో ఇరికించి జైలుకు పంపిస్తున్నారు ఇది వాస్తవం కాదా అన్నారు. గిరిజనబంధు, రైతుబంధు పేరుతో తడి గుడ్డలతో ఆదివాసులు గొంతు కోయాలని ప్రభుత్వ ఆలోచనలు మానుకోవాలని కోడిబొమ్మలు జోలికి వస్తే కెసిఆర్ ప్రభుత్వం భారీ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా తెలిపారు. అటవీ హక్కులు గుర్తుకు చట్టం–2005 కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు, ఉత్తర్వులు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కోసం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి 11 కులాలను అక్రమ పద్ధతిలో ఎస్టీ జాబితాలో చేర్చడం ఎందుకు అసెంబ్లీ వేదికగా తీర్మానం చేయడం చారిత్రిక తప్పిదమని అన్నారు. అసెంబ్లీలో కల్లుని గుడ్డిగా ప్రవర్తిస్తున్న ఆదివాసి ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ఇందుకు బాధ్యత వహించాలని, ఆదివాసి సమాజానికి సమాధానం చెప్పాల్సింది వారే అన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వమే జస్టిస్ చల్లప్ప కమిషన్ ఏర్పాటు చేసి మూడు నాలుగు కులాలు మాత్రమే కలుపుతానని ప్రజాభిప్రాయ సేకరించి ఇప్పుడు 11 కులాలు కలపడం ఆదివాసులు వంచించడమే అన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చాలంటే వారి యొక్క ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానం ఆహారపు శైలి సమిష్టితత్వం భాష తదితర అంశాల పరిణయం తీసుకోవాలని ఇది ఎక్కడ అమలు కాలేదని ఈ సందర్భంగా వివరించారు.ఆదివాసి సమాజం తక్షణమే మేల్కొని బలమైన ప్రజా ఉద్యమం ద్వారా న్యాయ పోరాటం కొనసాగించాలని ఇందు కలిసివచ్చే సంస్థలు, ఆదివాసి సంఘాలు, ప్రజా ప్రతినిధులతో బలమైన వేదిక ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా శిక్షణా తరగతులు

## – మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరావు

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి)** : కొత్తగూడెంలో తెలంగాణ మీడియా ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరావు తెలిపారు. శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహణపై పట్టణంలోని పి.ఆర్ ఫంక్షన్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో ఈనెల 11, 12 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జర్నలిస్టుల శిక్షణా తరగతుల గురించి వివరించారు. జర్నలిస్టుల శిక్షణ, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ మీడియా అకాడమీ పనిచేస్తుందని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, పెన్షన్లు, చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలను చేపడుతూ అన్ని రకాలుగా మీడియా అకాడమీ ఆదుకుంటుందని వివరించారు. ఇప్పటివరకు పాత 10 జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా, హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో మహిళా జర్నలిస్టులకు ఉర్దూ జర్నలిస్టులకు,దళిత జర్నలిస్టులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులను నిర్వహించామని వివరించారు.పాత పది జిల్లాల్లో జర్నలిస్టుల శిక్షణ పూర్తి చేసుకున్న నేపథ్యంలో కొత్త జిల్లాల్లో జర్నలిస్టులకు శిక్షణ తరగతులను నిర్వహించాలని అందుకు మొట్టమొదటిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఎంపిక చేసిన నేపథ్యంలో కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో ఫిబ్రవరి 11, 12 తేదీలలో రెండు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని రేపు ఉదయం 10.30కు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జడ్పీ చైర్మన్, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు విశిష్ట అతిథులుగా విచ్చేస్తున్నారని, సీనియర్ జర్నలిస్టులచే శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, సోషల్ మీడియా ధోరణులు, గ్రామీణ వార్తలు, మీడియాలో నైతిక ద్వారములు అనే అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి, జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మీడియా అకాడమీ మేనేజర్ వెంకటేష్, మీడియా అకాడమీ చైర్మెన్ ఓఎస్డీ రహమాన్, డి పి ఆర్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిడియస్‌యూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## – శాస్త్రీయ విద్య ద్వారానే సమాజాభివృద్ధి : పీడీఎస్‌యూ





**ఇల్లందు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థి రత్నాల జ్ఞాపకాలతో ముద్రించిన నూతన క్యాలెండర్ను పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వర రావు. పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పృధ్వి .వెంకటేశ్వర్లు విష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ విద్య ద్వారానే సమ సమాజ అభివృద్ధి సాధ్యమని, అలుపెరుగని పోరాటం చేసిన పి డి యస్ యూ విద్యార్థి అమరుల స్ఫూర్తితో శాస్త్రీయ దృక్పదం ను విద్యార్థులు అలవర్చుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. మత చాందసా భావాలను జొపించే నూతన జాతీయ విద్యా విధానం భారత దేశ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో బర్తరఫ్ చేస్తూ తీర్మానం చేసి వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వంతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లాల్సిన పాలకులు, విద్యార్థుల మెదడులలో మత చాందస్వా భావాలను జొప్పించే ప్రక్రియను పాలకులు చేయడం దారుణం అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పి పాలకులు పసి బాలలపై కులాలు, మతాలు ప్రాంతీయ అసమానతలు గా విభజించి పాలించు అనే విధంగా వారిని తయారు చేయడం, వారి మేధస్సును పనిచేయకుండా ఉంచడం వెనుక ఉన్న అంతర్యాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవాలని అన్నారు.విద్యారంగా అభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి భారత దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఈనాటి విజ్ఞాన ఘని ఆయన విద్యార్థిని రేపటి భారత దేశ మేదస్సు సంపద అన్నారు. మేదస్సు సంపద ఆయన విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత భారతదేశానికి అందించాల్సినటువంటి నేటి పాలకులపై ఉందని అలాంటి విద్యార్థులపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు యనగంటి వంశవర్ధన్, జిల్లా కోశాధికారి పార్ధసారథి,జిల్లా నాయకులు సాయి, కొమరం ఉదయ్,అశోక్, ఉష, అనూష,రత్నకుమార్, నాగరాజు,మహేష్ పాల్గొన్నారు.

# కొమరారమును మండల కేంద్రంగా ప్రకటించాలి

## – ఫిబ్రవరి 22 నుండి నాలుగు రోజులపాటు మర్రిగూడెం నుండి ఇల్లందు వరకు పాదయాత్ర

## – సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మోతిలాల్



**ఇల్లందు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : ఇల్లందు మండలం కొమరారం ను మండల కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు విడుదల చేసిన ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం సిపిఐఎంఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొమరారం మండల కేంద్రం ఏర్పాటుకై జరుగు పాదయాత్రను జయప్రదం చేయండి.కొమరారం కేంద్రం గా ను నూతన మండలాన్ని ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అలసత్వం ప్రదర్శిస్తున్నది దీనికి నిరసనగా కొమరారం మండల ఏర్పాటే లక్ష్యం గా మర్రిగూడెం నుండి ఇల్లందు వరకు ఫిబ్రవరి 22 నుండి నాలుగు రోజుల పాటు జరుగు పాదయాత్ర ను జయప్రదం చేయాలనీ, కొమరారం మండల సాధన కమిటీ కన్వీనర్, సిపిఐ ఎంఎల్ )న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కార్యదర్శి వి.మోతిలాల్ కోరారు. 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బానోతు హరిప్రియ ని గెలిపిస్తే కొమరారం మండలము సాధించిపెడతానని హామీ ఇచ్చారని, గెలిచిన తరువాత ఇచ్చిన హామీని మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పిటిసి ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే కొమరారంను మండల కేంద్రంగా చేస్తామని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎన్నికలలో హామీ ఇచ్చారని, తరువాత దానిని మరిచిపోయారని కొమరారం మండల సాధనకై శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని, పాలక పార్టీలు పట్టించుకోవడం లేదని, అందుకనే మళ్లీ ఉద్యమ బాట పడుతున్నామని అన్నారు.ఇక కొమరారం మండల సాధానే లక్ష్యం గా పోరాడుతామని ఈ పాదయాత్రలో గిరిజన సర్పంచ్ లు ఎంపీటీసి లు, న్యూడెమోక్రసీ నాయకులు ప్రజలు భాగస్వామ్యం అవుతారని తెలిపారు. మండల ఏర్పాటు చేయకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. స్థానిక శాసనసభ్యురాలు కొమరారన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఇప్పుడు జరిగే శాసన సభా సమావేశాల్లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ పాద యాత్రలో ప్రజలు జెండాలకు అతీతంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు.

# 15న వైరా నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం: విజయభాయి



**కొణిజర్ల, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : వైరా నియోజకవర్గం, వైరా లోని అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలో ఈ నెల 15న నిర్వహిస్తున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గం స్థాయి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని కొణిజర్ల పిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో నాయకులు విజయ భాయ్ ఎంపీపీ గోసు మధు,పెద్దమునగాల సర్పంచ్ పరికిపల్లి శ్రీనివాసరావు ,రాయల పుల్లయ్యలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరాలో నిర్వహించబోయే ఆత్మీయ సమ్మేళనం వైరా నియోజకవర్గ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలవాలని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో ప్రజాబలం ఉన్న ఏకైక నాయకుడు పొంగిలేటి మాత్రమే అని కొనియాడారు. ఇప్పుడు ఎప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వైరా నియోజకవర్గ పొంగులేటి కంచుకోట అనుకోవటానికి ఎటువంటి అతిశయోక్తి లేదని వక్తలు కుండ బద్దలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ బాయ్, స్థానిక ఎంపీపీ గొసు మధు, నాయకులు రాయల పుల్లయ్య, సురభి వెంకటప్పయ్య, కొనకంచి మోసే, చల్లగుండ్ల సురేష్, గడల నరేంద్ర నాయుడు, కనగంటి రావు . ఊటుకూరి రంజిత్ .పిట్టల వెంకటేశ్వర్లు రచ్చా రామకోటయ్య ఎంపీటీసీ గుండ్ల కోటి, కోసూరి నాగ కావూరి, శ్రీను,చవగాని నాగేశ్వరావు, కటుకూరి నారసింహరావు, బైరం బాలరాజు,మరికంటి ఎల్లయ్య,ఇజ్జగని శివ,బండారు శ్రీను,నల్లమోతు లక్ష్మయ్య,గోసు ఉపేందర్,కసుమల్ల సుధాకర్, వీరయ్య,ఇజ్రాయెల్,సందీప్, సతీష్,మహేష్,తదితరులుఉన్నారు .

# జేఈఈలో మంచి ర్యాంకు సాధించిన బాణోత్ అరవింద్‌కు మాజీ జెడ్పీటిసి అభినందనలు





**బోనకల్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామా నికి చెందిన. బాణోత్ రవి రజిత చిన్న కుమారుడు బాణోత్ అరవింద్ రావినూతల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ముగించుకుని ఖమ్మం కృష్ణ వేణి కాలేజీ లో ఎంపీసీ చదువుతూ... తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన. జేఈఈ మైన్స్ పరీక్ష లో. 99.09 మార్కులు సాధించి పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించడం పట్ల మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ అరవింద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఎంతో క్రమశిక్షణతో, శ్రద్ధతో ఉన్నత విద్యలో రాణించాలనే ధ్యేయంతో ముందుకు సాగుతున్న అరవిందుకు చిన్నప్పటినుంచి ఎంతో కష్టపడి చదివిస్తున్న అరవింద తల్లిదండ్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.అరవింద్ సాధించిన ర్యాంకులు పట్ల చాలా సంతోషంగా ఉందని, అరవింద్ విద్యాభ్యాసంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఇప్పటి యువతరం విద్యలో క్రమశిక్షణతో ముందుకు సాగితేనే వారి జీవితాలు పూలబాటలో కొనసాగించవచ్చని బానోతు కొండ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బస్సు వేళలు మారడం వలన తీవ్ర ఇబ్బందులు

**బోనకల్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : బోనకల్ మండలం నుండి ఖమ్మం వెళ్ళుటకు డైలీ ఉదయం 8 గంటలకు టీఎస్ 04 యూడీ 0945 అను నెంబర్ గల బస్సు డైలీ బోనకల్ టూ ఖమ్మం ప్రయాణికులు చేరవేస్తున్నది... అటువంటి బస్సు టైమింగ్స్ మార్చడం వలన డైలీ కాలేజీ, డ్యూటీ, వివిధ కారణాల వల్ల ఖమ్మం వెళ్లవలసిన ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..విద్యార్థులకి.. నిరుద్యోగులకు సామాన్య ప్రజలకి చాలామందికి డైలీ బోనకల్ నుంచి ఖమ్మం డైలీ వెళ్లి రావటానికి బస్సు పాస్ కలదు.బస్సు పాస్ ఉండి కూడా ఉపయోగం లేని పరిస్థితి.డైలీ బోనకల్ నుండీ ఖమ్మం వచ్చే అన్ని బస్సులు పాత బస్టాండ్ కి వెళ్తున్నాయి.విద్యార్థిని విద్యార్థులు మరియు నిరుద్యోగ ప్రజల్ని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ యాజమాన్యం బస్ టైమింగ్స్ మార్చగలరని ప్రజల కోరుచున్నారు దీన్నీ వెంటనే పరిగణంలో తీసుకోగలరని గౌరవినీలైనటువంటి ఆర్టీసీ ఆర్ ఎం ని డిపో మేనేజర్ రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ మండల ప్రజలు కోరుచున్నారు..

# బెల్లం వేణును అరెస్టు చేయాలని వినతి



**ఖమ్మం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** : బీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ ప్రజా సంఘాలు పార్టీలు ఆధ్వర్యంలో రూరల్ మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు బెల్లం వేణు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పెట్టి తక్షణమే అరెస్టు చేయాలని, ఖమ్మం జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధికారులకు రక్షణ కల్పించాలని నిరభ్యంతరంగా వారి పనులు వారు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య, కో కన్వీనర్స్ పెరుగు వెంకటరమణ యాదవ్, అబ్దుల్ రెహమాన్, ఆర్ పి పార్టీ నాయకులు సంజీవరావు,బచ్చల పద్మాచారి, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, గాదర్ బాబు, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,షేక్ మస్తాన్, మహిళా నాయకులు ఉపేంద్ర నాయక్ ,రమ్య, జంగిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)**: సత్తుపల్లి పట్టణం, కల్పతరు వీధికి చెందిన ఆలేటి రవిచంద్ర సత్యవాణి దంపతుల కుమారుడు కృష్ణ చైతన్య – చిన్మయిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య . వీరితోపాటు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, వార్డు నాయకులు మరికంటి శ్రీను, మేకల నరసింహారావు, చెన్నయ్య, మల్లేశం, శెట్టి మహేష్ మహదేవ మధు, చింతల సత్యనారాయణ తదితులున్నారు.

# కవిత నోరు అదుపులో పెట్టుకో....

## – మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధా

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ప్రజల పక్షాన పోరాడే క్రమంలో మహబూబాబాద్ కు వచ్చిన రేవంత్ రెడ్డి మీద బారాసా కార్యకర్తలు అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల మహబూబాబాద్ కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనవత్ రాధా మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ చేసే అరాచకాలను ప్రజలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారని దానిపై రేవంత్ రెడ్డి స్పందించడం పట్ల ఎంపీ కవిత కొర్రు కాల్చి వాత పెడతాం అనడం ఎంతవరకు సబబు అని ఆమె ప్రశ్నించారు గిరిజన దేవతల సాక్షిగా పాదయాత్ర చేస్తున్న రేవంత్ రెడ్డిని గిరిజనులను పట్టించుకోవడంలేదని అనడం హాస్యాస్పదం అని పిసిసి సవాళ్లకు చర్చకు సిద్ధమా అని ఆమె ప్రశ్నించారు ఎంపీ కవిత ప్రస్థానం ఎక్కడి నుంచి మొదలైందో తెలుసుకోవాలని తిన్న కంచంలోనే మట్టి పోస్తున్నావని కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదని ,మీపై ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని నోరు దగ్గర అదుపులో పెట్టుకొని మాట్లాడమని ఆమె వ్యాఖ్యానించారు మరో నేత దస్రు నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడిన రేవంత్ రెడ్డిని బారాస నాయకులు విమర్శించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు బారాసా అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగ భృతి ,ఇంటికో ఉద్యోగం అని ప్రచారం చేసి ఇప్పుడు వాటి ఊసే లేదని వాపోయారు ఎమ్మెల్యే, ఎంపీ చేసిన భూ ఆక్రమణలపై సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర నాయకులు భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ గిరిజనులను రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు అన్న వ్యాఖ్యలపై ఘాటుగా స్పందిస్తూ గిరిజన ముద్దుబిడ్డ సీతక్క యొక్క కుగ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభించారని ఆ మహాదేవతల సాక్షిగా గిరిజనుల



నేతలైన సీతక్క, బలరాం నాయక్ లాంటి ముఖ్య నేతలను వెంటబెట్టుకుని పాదయాత్ర చేసినప్పటికీ గిరిజనులను పట్టించుకోవడం లేదు అనడం హాస్యాస్పదం అని మెడికల్ కాలేజీ భూ నిర్వాసితుల్ని గాలికి వదిలేసారని వారు రేవంత్ రెడ్డి దగ్గర మొరపెట్టుకొని తమ బాధలు చెప్పుకున్నారని మెడికల్ కాలేజీ సర్వేనెంబర్ 287 లో 33 ఎకరాలు మెడికల్ కాలేజీకి ఇస్తున్నట్టు లేఖను చూపి 75 ఎకరాలు ఎమ్మెల్యే శంకర్ నాయక్ మరియు ఆమె తనయ తేజశ్రీ కలసి సర్వే నెంబరు సైతం మార్చేశారని దానిపై స్పందించాలి అని ఆయన ప్రశ్నించారు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టినట్టి ధరణి పోర్టల్ వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. భరత్ చంద్రారెడ్డి పట్ల బారాస కార్యకర్తలు చేసినటువంటి దుష్ప్రచారం మానుకోవాలని వారి తండ్రి హయాం నుంచి గిరిజనులకు వారు అండగా ఉన్నారని గత ఐదు తరాలుగా గిరిజనులకు అండగా ఉన్న కుటుంబ నేపథ్యం భరత్ చంద్రారెడ్డిది అని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు భరత చంద్ర రెడ్డి, మురళీ నాయక్, దస్రు నాయక్, నూనావత్ రాధా, విజయ లక్ష్మి, మనోరమ, ప్రసాద్ నాయక్, కోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# కంటి వెలుగుతోనే అంధత్వ నివారణ

## – మున్సిపల్ చైర్మన్, వెస్ చైర్మన్ రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి

**తొర్రూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగుతోనే అంధత్వ నివారణ అవుతుందని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం డివిజన్ డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు ఏర్పాటు చేసిన కంటి వెలుగు సబ్ సెంటర్ లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ తో కలిసి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్ర సమస్యలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, అద్దాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నేత్ర సమస్యలతో ఎవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,ఇది పేదలకు వరమని తెలిపారు,పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించే కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి పరీక్ష అద్దాలను తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని



ఇప్పటివరకు 4 వేల 200 మందికి కంటి పరీక్ష చేయడం జరిగిందన్నారు.1211 మందికి దగ్గర చూపు అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు.383 మందికి దూరం చూపు కంటి అద్దాలను అందించినట్లు తెలిపారు. కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా ప్రభుదాస్, డిపిఎంఓ వనాకర్ రెడ్డి,డాక్టర్ మీరాజ్, సిహెచ్ఓ రుద్రపతి విజయ్ కుమార్,డాక్టర్ జ్వలిత, డాక్టర్ సదానందం, వార్డు స్పెషల్ ఆఫీసర్ కనకరాజు,వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు దొంగరి శంకర్,నల్లపు రాజు,ఆప్తమెటిక్ భాస్కర్, సూపర్వైజర్ జయమని, కంటి వెలుగు సిబ్బందులు సాయి, స్థానికులు తోట అశోక్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్

**పెద్దవంగర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** నూతన వధూవరులను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు ఆశీర్వదించారు, శుక్రవారం రోజున మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మద్దెల వెంకన్న, మండల కేంద్రానికి చెందిన హోటల్ రాములు, కాన్వాయ్ గూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పనికర శ్రీనివాస్ కూతురు ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన



వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరిరావు, ఉపాధ్యక్షులు బానోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ అన్నపురం రవి, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, బోనగిరి లింగమూర్తి, కూకట్ల వీరన్న, కుమారస్వామి,శ్రీనివాస్, నూనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

# రేవంత్‌రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయండి

**గార్ల, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి):** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మాకంగా చేపట్టిన హత్ సే హత్ జోడో పాదయాత్రను జయప్రదం చేయాలని పిసిసి జనరల్ సెక్రెటరీ కోటూరి మానవతారాయ్ పార్టీ



కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని. స్థానిక వర్తక సంఘం భవనంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలోఅయన పాల్గొని మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారక్క తల్లుల ఆశీస్సులతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను ఈనెల ఆరో తారీఖున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని చేతిలో చెయ్యేసి ప్రజలందరికీ అభయమిస్తూ తెలంగాణలో కేసీఆర్ పీడ విరగడ కావాలని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొనసాగుతున్న పరిపాలన అంతమయ్యి ప్రజా సంక్షేమ పరిపాలన కోసం దృఢ సంకల్పంతో హాత్ సే హాత్ జోడో యాత్ర పేరుతో మేడారంలో తొలి అడుగు పడిందన్నారు. తొమ్మిదేళ్ల అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ సైనికులు ప్రజలకు అన్ని విధాలుగా అండదండలుగా నిలిచారని పేద ప్రజలకు సుపరిపాలన అందించాలని ఇందిరమ్మ రాజ్యం తేవాలని సంకల్పంతో మొక్కవోని దీక్షతో రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఇల్లందు నియోజకవర్గంలో కొనసాగుతుందని శనివారం సాయంత్రం ఏడు గంటలకు జగదాంబ సెంటర్ లో నిర్వహించే కార్నర్ మీటింగ్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఎ జలీల్, మండ రాము గౌడ్, జవ్వాజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యనముల గంగా, గుగులోతు శ్రీనివాస్, శంషాద్ బేగం ,మాలోత్ వెంకట్ లాల్, వశ్య, ఎర్రగడ్డ శ్రీనివాస్, భయ్యా సురేష్, కమల శారద, మాణిక్యరావు, బిక్కు ,భీమా, విటల్, నాగేష్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులో ఎన్నికలు నిర్వహించాలి

## – లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోగల 8వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్ మరణించి దాదాపుగా 10 నెలలు గా వస్తున్న ఇప్పటివరకు ఆ వార్డులో ఎన్నికలు నిర్వహించకపోవడం చాలా దారుణమని లంబాడి హక్కుల పోరాట సమితి



మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎలక్షన్ అడ్మినిస్ట్రేషన్ అధికారిని కలిసి 8వ వార్డులో ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ 8 వార్డు ఎస్టి వార్డు కాబట్టి ఆ వార్డులో గిరిజన లంబాడ ప్రజలు స్థానిక సమస్యల కోసం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆ వార్డులో వార్డు ప్రతినిధి అభివృద్ధి పనులు ఇప్పటికైనా 8వ వార్డు కు ఎలక్షన్లు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో గల గిరిజన ఎస్టీ లంబాడ కులాలకు చెందిన భూములు అన్యాక్రాంతానికి గురై ఆక్రమణల పాలై గిరిజన ఎస్టీ లంబాడాల ప్రజలు రైతులు చాలా నష్టపోతున్నారు కావున దీనిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఎన్నికలు నిర్వహించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్ మహబూబాబాద్ టౌన్ ప్రెసిడెంట్ భానోత్ సిద్ధు నాయక్ గౌరవ టౌన్ అధ్యక్షులు కేలోత్ మల్సూర్ నాయక్ జిల్లా యూత్ అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్ టౌన్ కార్యదర్శి భూక్య సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకో..



- మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్
- ప్రజా సేవలో ఆయన మించినవారులేరు
- నీ చిల్లర మాటలు డోర్నకల్ లో చెల్లవు
- ఇక్కడి ప్రజలకు రెండు కళ్లు ఎమ్మెల్యే, ఎంపీ
- గిరిజన నేతలపై రేవంత్ ఆరోపణలు సిగ్గుచేటు
- మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు

**మరిపెడ, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తల అభిమాన నాయకుడు రెడ్యానాయక్.. జనరల్ రిజర్వేషన్ అయినా నాలుగు దఫాలు ఇక్కడి ప్రజలు పట్టం కట్టారంటే ఆయన పని తనం రాష్ట ప్రజానికి సుపరిచితమే అని, అలాంటి మచ్చలేని గిరిజన నాయకుడు, ఎంపీ కవితపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు ఘాటుగా స్పందించారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జోడో యాత్రలో భాగంగా మరిపెడలో చేసిన వాఖ్యలను శుక్రవారం ఆమె మరిపెడ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి ఖండించారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నో ఏళ్లుగా నిస్వార్థ సేవలందిస్తున్న తమ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిరాధార ఆరోపణలు చేయటం తగదన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒ సారి మంత్రిగా చేసినా తన నియోజకవర్గాన్ని ప్రజలను ఎన్నడు విడిచి వెల్లలేదని, తన ప్రజలతో మమేకమై వారి బాధలను, వారి అవసరాలను తీరుస్తూ స్వగ్రామంలో ఉంటున్న ఏకైక నాయకుడు రెడ్యానాయక్ అన్నారు. సమితి ప్రెసిడెంట్ మొదలు కొని నేడు ఆయన ఎన్ని పదవులు చేపట్టినా ప్రజా సేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆయన కుటుంబం విషయానికొస్తే తామంతా ఆయన నాయకత్వంలో పెరిగిన పిల్లలమే అని, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలుగా, ప్రజాప్రతినిదులుగా ఆయన పేరుతో ఆయన మీద నమ్మకంతోనే ఇక్కడి ప్రజానీకం తమని ఎన్నుకున్నారంటే అతిషయోక్తిలేదన్నారు. అంతటి మహా నాయకుడు, గిరిజన నేతపై అసత్యపు ఆరోపణలు చేయటం రేవంత్ రెడ్డి లాంటి బ్లాక్ మేయిలర్ స్థాయి కాదన్నారు. రేవంత్ రెడ్డి స్వతహాగా ఒక ఐరన్ లెగ్ అని టీడీపీలో ఉండి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలు వెళ్లిన దొంగ అని ఎద్దేవ చేశారు. గత్యంతరం లేక కాంగ్రెస్ గూటికి చేరితే తన సొంత నియోజకవర్గ ప్రజలు ఛీకొట్టి ఒడగొట్టి ఇంటికే పరిమితం చేశారని గుర్తు చేశారు. అనంతరం మల్కాజ్గిరి నుంచి ఎంపీగా పోటీ చేసి సావు తప్పి కన్నులొట్టపోయిన చందంగా గెలిచాడన్నారు. భూకబ్జాలు చేసే అవసరం ఆయనకు లేదని, స్వతహగా రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన కృషిని నమ్ముకుని ఇంత ఎత్తుకు ఎదిగారన్నారు. 2015లో కూడా ప్రజల కోరిక కార్యకర్తల అభిష్టం మేరకే సుమారు లక్షమందితో కలసి టీఆర్ఎస్లో చేరారని స్పష్టం చేశారు. అదే విధంగా దేశంలోనే తొలి లంబాడి మహిళా ఎంపీ అయి అతి చిన్న వయస్సులో ఎన్నో అభివృద్ది పనులు చేస్తు అందరికి తలలో నాలుకలా ఉండే ఎంపీ మాలోత్ కవితపై భూకబ్జా ఆరోపణలు చేయడానికి సిగ్గులేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపీ కవితలు ఒక్క గుంట భూమి కబ్జా చేసిన దఖాలాలు లేవని, వారి కృషి వారికి ప్రజల పట్ల ఉన్న నమ్మకమే వారిని ఇంత వారిని చేసిందన్నారు. చిల్లర మాటలకు చిల్లర చేష్టలు వేరే ఎక్కడైనా చూసుకొమ్మని, మానుకొట జిల్లాలో పని చేయవని ఘాటుగా హెచ్చరించారు. అత్యదిక లంబాడీలు కలిగిన ఈ నియోజకవర్గంలో గడచిన 40 ఏళ్లలో విశేషమైన అభివృద్ధి జరిగిందని, దానికి ఒకే ఒక్క కారణం రెడ్యానాయక్ అన్నారు. ఇక్కడి పేద గిరిజన విద్యార్థుల కోసం ఎన్నో గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు కట్టించిన ఘనత రెడ్యానాయక్కే దక్కుతుందన్నారు. చుట్టపుచూపుగా నియోజవకర్గానికి వచ్చి పోయే నీ చెంచాలు ఇచ్చిన కాగితం చదివే కంటే ముందు ఇక్కడి ప్రజలు రెడ్యానాయక్ను ఆయన కుటుంబాన్ని ఇన్నెళ్లుగా ఎందుకాదరిస్తున్నారో తెలుసుకుని ఉండాల్సిందన్నారు. ఇంకో సారి తమ ప్రియతమ నేతను, తమ ఆడబిడ్డ మాలోత్ కవితను గురించి మాట్లాడితే సహించేదిలేదని, మరో మారు ఇక్కడికి వస్తే ప్రజలే తరిమితరిమి కోడతారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, భారాసా జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి రఘు, నీలికుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాస్ రావు, దంటకుంట తండ సర్పంచ్ గుగులోత్ భరత్ కుమార్, తండ ధర్మారం సర్పంచ్ దారా ఆనందర్, లచ్చతండ సర్పంచ్ గుగులోత్ భీకు నాయక్, స్టేజీ తండా సర్పంచ్ బీమా నాయక్, వీరారం సర్పంచ్ పద్మ హరినాయక్, వెంకటియ తండా సర్పంచ్ సూర్యానాయక్, లూనావత్ తండా సర్పంచ్ వీరమల్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, గాలివారిగూడెం సర్పంచ్ ఎడెళ్లి రామయ్య, గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్, భారాసా నాయకులు ముఖేష్, చిత్తనూరి వెంకన్న, మామిడాల మునేష్,

## మంత్రి ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు




**తొర్రూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి పరిచి జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య లు విమర్శించారు.హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మాస ప్రమోద్,పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ లతో కలిసి మాట్లాడుతూ ప్రజాభిమానం కలిగిన ఓటమి ఎరగని ఎర్రబెల్లి వంటి నిక్కాన నాయకున్ని రేవంత్ రెడ్డి దుర్భాషలాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ఐరన్ లెగ్గుతో సమానమని,ఏ పార్టీలో వెళ్లిన ఆ పార్టీ నాశనం కావడం ఖాయమన్నారు.

## వృద్ధులకు వరం కంటి వెలుగు

### – సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్

**గార్ల, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం వృద్ధులకు వరంవంటిదని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ అన్నారు. శుక్రవారంనాడు గార్ల మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ నూతన భవనంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆర్డర్ చేసిన కళ్లద్దాలను 26 మంది వృద్ధులకు సర్పంచ్ బన్సిలాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం . ఈ సందర్భంగా బన్సిలాల్ మాట్లాడుతూ కంటి చూపు మందగించిన వృద్ధులకు తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ఎంతో ఉపయోగకంగా ఉంటుందన్నారు. పేదలైన వృద్ధులు కంటి రోగాలతో బాధ పడకుండా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. దీనిలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ప్రభుత్వం కళ్ళద్దాలు పంపిణీ చేస్తోందన్నారు. వృద్ధులు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవినాష్ హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ ఇస్మాయిల్ బుజ్జమ్మ ఎఎన్ ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగరలో యతిరాజారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- నాడు తొర్రూర్, నేడు పెద్దవంగర మండలాల ఏర్పాటులో యతి కుటుంబం
- విగ్రహం ఏర్పాటు చేసేదాకా విశ్రమించేది లేదు
- నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి

**పెద్దవంగర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో చరిత్ర లిఖించిన మహానేత నెమరుగొమ్ముల యతిరాజరావు అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు, శుక్రవారం రోజున విలేకరుల ఇష్టాగోష్టిలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఆయన భార్య విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా, కుమారుడు డాక్టర్ సుధాకర్ రావు మరొకసారి ఎమ్మెల్యేగా దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు నియోజకవర్గ ప్రజల మనసులను గెలుచుకుని,రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పినటువంటి చెన్నూర్ టైగర్ గా పిలువబడే వడ్డెకొత్తపల్లి వాస్తవ్యులు మాజీ మంత్రి స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు విగ్రహాన్ని నూతనంగా ఏర్పడినటువంటి పెద్దవంగర మండల కేంద్రంలో, మరియు నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని మండలాలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు, అదేవిధంగా నూతన మండలం ఏర్పడడం కోసం మాజీ మంత్రి యతిరాజారావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మరియు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఎన్టీఆర్ కాలంలో మంత్రిగా పనిచేసిన యతి రాజారావు, రాష్ట్రంలో ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఏ విధంగా చిరస్థాయిగా నిలచిపోయాడో, అదేవిధంగా జిల్లా, నియోజకవర్గ, మండలాల ప్రజల మనసులలో ఎనలేని ముద్ర వేశారు, మండలాలను అన్నింటిని అభివృద్ధి చేయడంలో ఎనలేని కృషి చేసి, నూతన మండలంగా ఏర్పాటు చేయడమే కాకుండా బస్ డిపో, డిగ్రీ, ఇంటర్ ప్రభుత్వ కాలేజీలను, ప్రభుత్వ హాస్పిటల్, బస్టాండ్, తోరూర్రెం పట్టణ కేంద్రంలో 33/11 కెవి సబ్ స్టేషన్, వడ్డేకొత్తపల్లిలో 220/11 కెవి సబ్ స్టేషన్, ను ఎంతో





శ్రమ ఫలితంగా ఎన్నో ప్రభుత్వ సౌకర్యాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినటువంటి యతిరాజారావు విగ్రహాన్ని కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు.యతిరాజరావు పార్కులో సగం విగ్రహమే కాకుండా నిండు నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ౦, తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ప్రజల యొక్క చిరకాల వాంఛ అని, అప్పటి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు కోరడం జరిగింది, తొర్రూర్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన ఆదర్శనీయుడు మార్గదర్శకుడు ప్రజల మనిషి మనసున్న మహారాజు చెన్నూర్ టైగర్ ను విగ్రహరూపంలోనైనా ఏర్పాటు చేయాలని తొర్రూరు పట్టణ శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు, ఇకనైనా ప్రజల ఆకాంక్షల మేరకు తొర్రూర్, పాలకుర్తి దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి మరియు పెద్దవంగర మండల కేంద్రాలలో యతిరాజారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

# పొలిటికల్ పవర్ హబ్ రెడ్యానాయక్

**– నువ్వో నయా రజాకార్ ,బురిడీ మాటల బుడ్డర్ ఖాన్.రేవంత్**

**– డోర్నకల్ నియోజకవర్గ వరప్రధాత పై వంకర వాగుడా**

**– ఆడి తప్పని హరిశ్చంద్రులు రెడ్యానాయక్ గురించి అవాకులు చవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక**



**కురవి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత గౌరవ శాసనసభ్యులు డి యస్ రెడ్యానాయక్ ,యంపి మాళోత్ కవితమ్మ, యువనేత రవిచంద్ర పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.నేడు కురవి మండల కేంద్రము లో జరిగిన పాత్రికేయుల సమావేశం ....జోడో పాద యాత్ర కాదు......రేవంత్ రెడ్డి అండ్ కో అధికార దాహ యాత్ర.బిఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి..బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్..అభివృద్దే ఎజెండాగా....ఆరు సార్లు ఎమ్మెల్యే.. తీటామాటల రేవంత్ నువ్వు తలక్రిందులుగా తపస్సు చేసిన వారి ఘనతను సాధించలేవు..నీ పక్క నున్న బంట్రోత్లను అడుగు.. సుమారు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రజా ప్రస్థానం.ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన వారు రెడ్యానాయక్ .నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ మే దేవాలయం గా ప్రజలే దేవుళ్ళు గా భావించి.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తమ సమస్యలుగా స్వీకరించి వాటిని పరిష్కరిస్తున్న నిజమైన ప్రజాసేవకులు మా నాయకులు రెడ్యానాయక్ ..గడీల పాలనవారిది కాదు గంగిరెద్దు పోకడ నీది..నీ బట్టెబాజ్ మాటలు, ఎవ్వరూ నమ్మరు.. ఇంకొక సారి నియోజకవర్గం లో తొంగి చూసి తొండి ఆటలు,తిక్క మాటల సొల్లు కబుర్లు చెబుతే రేవంత్ నీ తాట తీసి డప్పు నగారేస్తం బిడ్డాతుమ్మితే ఊసిపోయే ముక్కు.............. నువ్వు నీ పక్కనున్న చోర్ సోపతిగాళ్ళు..ఇల్లీగల్ వ్యాపారాలకు కేరాఫ్ అడ్రస్..మీ అభ్యర్థులు.. ఇదెక్కడి పితలాటక విడ్డూరం..దొంగే దొంగ దొంగ అరిచినట్లు,గుమ్మడి కాయల దొంగ ఎవడు అంటే భుజాలు తడుముకున్నట్లు..నువ్వొక గజదొంగ,నీకిద్దరు నియోజకవర్గం లో తోడు దొంగలు..నువ్వు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదు.. చరిత్ర తెలుకో రేవంత్.. సబ్బండ వర్గాల సంక్షేమ ప్రధాత రెడ్యానాయక్....డోర్నకల్ గడ్డ రెడ్యానాయక్ అడ్డ....గురివింద చందంగా నిన్ను నువ్వు చూసుకుని నీ పక్కపొంటి ఉన్నోన్ని సూడు ఒకడు ఉద్దెర గాడు.. ఇంకొకడు మాయగాడు..మీ అభిమాన సైన్యమే ఆ ప్రభుద్దులపై నీకు వినతిపత్రం ఇచ్చిందంటే వారెంత సమర్థులో తెలుసుకో..అసలు మాపియా నీ ఇరుపక్కల నిలబడ్డోళ్ళు..ఇసుక మాపియా అన్నవు కదా కచరా మాటల రేవంత్ ఒక్కటి నిరూపించక పోతే నువ్వన్న ఆకేరు ఇసుక దిబ్బల్లో నిన్ను,నీకు రాసిచ్చిన ,రాంచంద్రునాయక్ , నెహ్రూ నాయక్ లను మెడకాయ వరకు పాతిపెడుతం.నీ కడుపుల సళ్ళ కదలకుండా కారులో తిరుగుతానవు అంటే అది రెడ్యానాయక్ చలువే....నీ పక్కనున్న సంక్రాంతి కి వచ్చే గంగిరెద్దుల నడుగు.. ప్రతి పల్లె,ప్రతి తండా, గూడెం, మండలాలను, పట్టణాలను లను కలుపుతూ ఒకదానినొకటి అనుసంధానం చేస్తూ వేసిన రహదారులు కావా రేవంత్.నువ్వు నీ సిగ్గులేని చిల్లర మళ్ళర విమర్శలు..డోర్నకల్ నియోజకవర్గ అపరభగీరథుడు రెడ్యానాయక్ .కాళేశ్వర జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత రెడ్యానాయక్ దే.నువ్వు దార్లె పోతాంటె కుంట, చెరువు వంక చూడు .నువ్వు మునిగేన్ని నీళ్ళున్నయో లెవ్వోచూడు.సన్నాసి చవటల మాటలు విని ఏది రాసిస్తే అది చదువుడు కాదు.కష్టం అన్న ప్రతి ఒక్కరిని పార్టీలకతీతంగా కంటికి రెప్పలా కాపాడే మహిమాన్వితమైన గుణం మాళోత్ కవితమ్మ ది. నీ కార్యకర్తల్ని అడుగు ఏ ఇంట్లో వారు చేసిన లబ్ది చేకూరలేదో ఇక యువనేత రవిచంద్రన్న గురించి మాట్లాడే అర్హత నీ పక్కనున్న భూ బకాసురులకు అసలే లేదు.నిస్వార్థ సేవకులు..తండ్రి బాటలో తను పయనిస్తూ ప్రతి గడపన ప్రతి కుటుంబం తో మమేకమై ప్రతి ఇంటి బిడ్డలా వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకునే అసలైన సిసలైన జననాయ కుడు.మీ లాంటి ఉద్దెర గాళ్ళను ఊరు దాటించే భవిష్యత్ బ్రహ్మాస్త్రం రవిచంద్రన్న.ఇక జూటామాటలు చాలించి జర్నలిస్టు మిత్రుల డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి నీకు రాసిచ్చిన మీ బ్యాండ్ మేళం బ్యాచ్ నడుగు .ఒక సారి మరిపెడ తొవ్వపొంటి చూడు.వాళ్ళకిచ్చిన ఇండ్లగుపడుతయి. నియోజకవర్గంలో.రైతులకు ఇబ్బందా..నువ్వన్నట్లు .నియోజకవర్గం లో ఇరగ కాసిన మిర్చితోటలు ఏరుటకు కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్నారు.కొద్దిగ నాలుగురోజులు తోటల ఏరుకుంట ఉండు.. తెలంగాణ జాతిపిత కెసిఆర్ గురించి మాట్లాడే అర్హత లేదు.మా అమరవీరుల ఉసురు తగిలి నీ కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా భూస్థాపితం అయితాంది.అరంకొరి మాటల దగాకోరు.ప్రగతి భవన్ ప్రజల సొత్తు,నీ కాంగ్రెస్ జెండా నో ఇంకో జెండా నో పాదుతానికి.అడ్డాకాదు ..యావత్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం.. సెక్రటేరియట్ కే అంబేద్కర్ పేరు ప్రతిపాదించిన నిజమైన అంబేద్కరిస్టు కెసిఆర్ .ఉధ్యమ కాలంలో యాడబోయినవు.చంద్రబాబు సంకల చేరి గడ్డం బాబు కాళ్ల దగ్గర అడ్డంగా మోకరిల్లినవు.నువ్వా మాట్లాడేది.ఏ ఎండకు ఆ గొడుగు పట్టి స్వార్థంతో పార్టీలకి, నమ్మిన కార్యకర్తలను నట్టేట ముంచి పంగనామాలు పెట్టి పార్టీ లని స్వార్థంతో మారిన మీరెక్కడ.నియోజకవర్గ అభివృద్ధి కి ఆటంకం కలగకుండా కేవలం ప్రజాశ్రేయస్సుకై నిర్ణయం తీసుకున్న వారెక్కడ..ఆఖరికి నువ్వు కాంగ్రెస్ పార్టీ ల కుంపటి పెట్టి దాన్ని కూలదోసేదాక నీకు సల్లారదనుకుంట. నీకు చేతనైతే నీ పక్కనున్న బందిపోట్లను కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు భరోసా ఇవ్వమను..అమాస చంద్రుడా రాంచంద్రునాయక్ నువ్వా విలువల గురించి మాట్లాడేది..నీకు అవకాశం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అది నీకు రాజకీయంగా జన్మనిచ్చిన కన్నతల్లి..కాని ఓడిన మరుక్షణం కార్యకర్తలను గాలి కొదిలేసి పట్నానికి బిస్తర్ కట్టినవు..నిన్నేమనాలి. సన్నాసి. నియోజకవర్గ ప్రజలు పలుమార్లు తిరస్కరించిన సిగ్గులేకుండా ఇన్నేఏలాడుతున్నవు ఇంకో ధన పిశాచి నెహ్రూనాయక్ .. ఇల్లీగల్ మాఫియాలకు కేరాఫ్ అడ్రస్.నువ్వు లోకలంటవు.రాజకీయ అజ్ఞానివి. ఉండేది పండేది పట్నం ల.. నీకేం తెలుసు ప్రజాసమస్యలు.పేటియం బ్యాచ్ తో నే నీ అటాచ్మెంట్ . అధికార దాహంతో అర్రులు చాస్తున్న మిమ్మల్ని ఒర్రెల పెట్టుడు ఖాయం..ఈ కార్యక్రమంలో,ఝుట్టిఛి భాస్కర్,ఆలయ కమిటీ చైర్మన్ రామునాయక్,ఆలయ కమిటీ ఛైర్మన్ రాజు నాయక్, మాజీ యం పి పి రాంచంద్రయ్య, సీనియర్ నాయకులు కొణతం విజయ్,బెడద వీరన్న,బండారి రమేష్,సంగెం భరత్,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,యూత్ అధ్యక్షుడు బానోత్ రమేష్, సర్పంచ్ లు తేజావత్ అమ్రిబాయి,కట్ల కరుణాకర్,మాళోత్ రమేష్,మల్లెపాక మధు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు ..

## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది : బిజెపి

**గార్ల, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నిరంకుశ రాక్షస పాలన కొనసాగుతున్నదని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజల రాక్షస పాలనకు చరమగీతం పాడి రామ రాజ్య పాలనను ఎన్నుకోబుతున్నారని బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఖమ్మం ఎంపి అభ్యర్థిగా పోటీచేసిన వాసుదేవరావు అన్నారు. శుక్రవారంనాడు స్థానిక గ్రామ పంచాయతీ సమీపంలో బిజెపి మండల అధ్యక్షుడు జశ్వంత్ ఠాగూర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ గార్ల మండల కార్నర్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసుదేవరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన రాక్షస పాలనగా ఉందని రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు , ఇంటింటికి నల్ల ప్రతి జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మనబడి, దళిత బంధు, గిరిజన బంధు కార్యక్రమం ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో చేపట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ ఏ ఒక్క నిరుద్యోగికి ఇంతవరకు భృతి చెల్లించలేదని అన్నారు. మానుకోట జిల్లాలో నిర్మించినటువంటి ఐదువేల డబుల్ బెడ్ రూమ్ లకు గాను రెండువేల మందికే డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరిగిందిని



మిగిలిన 3000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తాగుబోతులకు అడ్డాలుగా మారాయని ఆరోపించారు. గార్ల రాంపురం హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మిస్తామని బిల్లు సాంక్షన్ అయిందని టపాసులు కాల్చిన బిఆర్ఎస్ నాయకులు ఇంతవరకు ఎటువంటి పనులు మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ ఇల్లందు నియోజక వర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు, రాంపురం హైలై బ్రిడ్జి వంతెన, పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తిరిగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి విమల కుమార్ జైన్, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగని గోపికృష్ణ భద్రాద్రి కొత్తగూడెం అధికార ప్రతినిధి రామ్ చంద్ర నాయక్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సుందర్ ,మండల నాయ కులు నాగేంద్రబాబు, బుచ్చిబాబు ,దేవా, శేఖర్, ప్రశాంత్, చిరంజీవి ,వీర్య నాయక్ పాల్గొన్నారు.

## ఏ చర్చకైనా మేము సిద్ధం

**– విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) :** పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారసజిల్లాఅధ్యక్షులు మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బారాస నేత రవి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఒక గిరిజనం పార్లమెంట్ మహిళలపై దుష్ప్రచారం చేస్తున్నారని హాత్ సే హాత్ జోడో ను హత్ సే హత్ చొడో అన్న విధంగా చేశారని, బెల్లం నాయక్ నువ్వు ఏ జాతి కోసం పోరాటం చేస్తున్నావు ఆ జాతి నుంచి వచ్చిన మహిళపై అవాకులు చివాకులు పేరడం పూర్తిగా ఖండిస్తున్నాం అని గర్జించారు బలరాం నాయక్ నువ్వు ఎలా మంత్రి ఐనవ్ మేము శాంతంగా లేకపోతే దెబ్బల రుచి చూసేవాడివి అని హెచ్చరించారు. బారాస నాయకులు సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ రాజకీయాలపై కనీస అవగాహన లేనివారు అధికారం కోసం రేవంత్ రెడ్డి నిప్పు కోసం అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఎటువంటి చర్చ కైనా మేం సిద్ధం అని మీరు ఒక తేదీని ఫిక్స్ చేసుకొని రండి ఎక్కడికైనా మేము రెడీ అని చెప్పి సవాల్ విసిరారు. నువ్వు నావత్ రాదా భాష వ్యవహారం మార్చుకోవాలని రెడ్యానాయక్ లాంటి



మనిషిపై మాట్లాడడం మీ స్థాయికి తగదని బి ఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. భారస ప్రజాప్రతినిధులు పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా కండిస్తూ మహబూబాబాద్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశంలో రేవంత్ రెడ్డిని కడిగి పారేసిన మహబూబాబాద్ భారస నాయకులు.కార్యక్రమంలో భారస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి ,కె.ఎస్.ఎన్. రెడ్డి రావుల రవిచందర్ రెడ్డి , ముత్యం వెంకన్న గౌడ్ జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా , టీఆర్ఎస్వీ నాయకులు గుగులోత్ రవి నాయక్ ,వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు మాధవ్ బాణోత్ హరిసింగ్ ,భూక్య ప్రవీణ్ నాయక్,నల్లని నవీన్ రావు బోడ పృథ్వీరాజ్ ,బోడ లక్ష్మణ్ నాయక్,పొన్నాల యుగేందర్ మైనారిటీ నాయకులు షకీల్మ, మనాది రాజేష్ బాణోత్ రాము నాయక్, గుర్రాల సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి



**మధిర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని కంద్రిక, బనిగండ్లపాడు, రామన్నపాలెం గ్రామాల్లో శుక్రవారం శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా పెద్ద గోపవరం మాజీ ఎంపీటీసీ సామునూరి కృష్ణార్జున రాజు కూతురు వివాహానికి హాజరై నూతన వధువును ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన శీలం వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామంలో సిలువేరు కుటుంబాన్ని, పున్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. రామన్నపాలెం వెన్నపూస సైదా రెడ్డి కుమారుడు జీవన్ రెడ్డి, అఖిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు అదే గ్రామంలో తల్లపరెడ్డి రామకోటారెడ్డి గారు ఇటీవలే కంటి ఆపరేషన్ చేయించుకోగా ఆయన ఇంటికి వెళ్ళి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధిర లోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న చింతకాని మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, జడ్పిటిసి శీలం కవిత, దేవిషెట్టి రంగారావు, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ జెడ్పిటిసి అంకసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, శీలం వీరవెంకటరెడ్డి, చావలి రామరాజు, యర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, భాగం నాగేశ్వరరావు, చిలకా వెంకటేశ్వర్లు, కొత్తపల్లి విద్యాసాగర్, ప్రశాంత్,శీలం వెంకట్రామిరెడ్డి, రాజుపాలెం మాజీ సర్పంచ్ వెన్నపూస వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాలెం ఉప సర్పంచ్ ఇనపనూరి నాగేశ్వరావు,గూడూరు రమణారెడ్డి, గూడూరు నర్సింహా రెడ్డి,రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తమ రాజు, రేమిడిచర్ల ఎంపీటీసీ వెంకయ్య,బుర్ర నారాయణ, నరసింహారెడ్డి, సిలివేరు వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి,బాలాజీ రెడ్డి,కోపూరు నరేష్, ఆనంద్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, బండారు వెంకటరావు, బండారు శ్రీనివాసరావు,తల్లపరెడ్డి నర్సిరెడ్డి,లక్కిరెడ్డి నర్సిరెడ్డి,వెంకటప్పారెడ్డి, శీలం వెంకటేశ్వర రెడ్డి, బుచ్చిరెడ్డి పాలెం మాజీ సర్పంచ్ నర్సింహా రావు, జంగా శ్రీనివాస్ రెడ్డి,చిట్టిబొమ్మల శ్రీనివాస్ రావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, యన్నం పిచ్చి రెడ్డి, శీలం లింగారెడ్డి, అక్కినపల్లి నాగేశ్వరరావు, గుండ్ల రత్నబాబు ,పొంగిలేటి అభిమానులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం/ కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (మనం బ్యూరో) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, కంద్రిక, మధిర పట్టణంలోని టీవీఆర్ ఫంక్షన్ హాల్, తల్లాడ మండలంలోని కలకొడిమ, కుర్నవల్లి, కొత్తగూడెం పట్టణంలోని ఇల్లందు క్లబ్, జూలూరుపాడు మండలంలోని అనంతారం, ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్స్, సప్తపది ఫంక్షన్ హాల్ , ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ హర్ష కన్వెన్షన్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. నూతన వధూవరులను దీవించి పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. అంతకుముందు గుంటూరు జిల్లాలోని ఆత్మకూరులో జరిగిన తన మేనకోడలి కుమార్తె వివాహ వేడుకలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కొత్త జంటను ఆశీర్వదించారు.



**వేడుకగా తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శు క్రవారం ఘనంగా జరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి శీనన్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలొచ్చి దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ దయాకర్ రెడ్డి చే కేకులను కట్ చేయించారు.

# క్యాడర్ లేని లీడర్ల సంఘం ఐఎన్టియుసి

## టిబిజికేఎస్ ఇల్లందు ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్

**ఇల్లందు ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** ఇల్లందు సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాద్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి కార్మిక సంఘాలలో..క్యాడర్ లేని లీడర్ల పార్టీ ఐ ఎన్ టి యు సి ఎన్నికలకోసం కలలు కంటు కల్లిబొల్లి మాటలతో గారడీ చేస్తున్నారనీ విమర్శించారు. మీ ఇంటి కొట్లాట తో వేజ్బో ర్డ్ సమస్యను కోర్టుకు తీసుకవెళ్లి కార్మిక సమస్యను గాలికి వదిలిన మీరు కర్మిక సమస్యలు పరిష్కరిస్తామని అనటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మా గౌరవ అద్యక్షు రాలు కవితను విమర్శించే స్థాయి మీకు లేదు, దేశంలో బొఫర్స్ కుంభకోణం, రఫెల్ కుంభకోణం, బోగ్గగనుల కుంభకోణం, ఒలంపిక్ కుంభకోణం మీ పరిపాలన మొత్తం కుంభకోణాల మయం అని. అలాంటి మీరు అవినీతి గురించి మాట్లాడటం అంటే అవినీతి సిగ్గుపడి తలవంచు కుంటుందని నిందించారు . కాంగ్రెస్ జమానాలో సింగరేణి లభాలన్ని ఆంధ్రకు తరలించిన మీరు ఇవ్వాళ తెలంగాణ బాగు పడుతుంటే కండ్లు మండి ఏడుస్తున్నారనీ విమర్శించారు. జె కె ఓ సి ప్రవేట్ చేతిలో పెట్టొద్దని మేం కొట్లడుతుంటే మీరు అయిపోయిందని సర్క్యులర్ వచ్చిందని తెలిసి తెలియని మాటలు చెపుతున్నారు. మీదగ్గర ఉన్న ఆ సర్క్యులర్ బైట పెట్టమని సవాల్ విసురారు. ఇంకా పబ్లిక్ హియరింగ్ కూడా కానీ ప్రాజెక్ట్ మీద జోస్యం చెప్పి కార్మికులను గందరగోళం చేస్తున్నారనీ. ఇక ఈ దేశంలో ప్రవేటే కరణకు అజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని, బొగ్గ గనులను ప్రైవేట్ వారికి ఇవ్వటం మొదలు పెట్టింది కూడా కాంగ్రెస్ పార్టీ యే నని, అలాంటి మీ నేతి బీరకాయ మాటలు కార్మికులు నమ్మరని ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదనీ అన్నారు. నిన్న అసెంబ్లీ సాక్షిగా గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ సింగరేణి నీ కపాడికుంటామని చెప్పి మా పార్టీ వైఖరి స్పష్టం చేశాడు. ఖచ్చితంగా సింగరేణి నీ కాపాడు కుంటాం. సింగరేణి కార్మికుల హక్కుల కాలరాసిన చరిత్రహీనులు, డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిన వారు నీతులు చెప్పటం విడ్డూరం గా ఉందినీ విమర్శించారు. టీబీజీకేఎస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరనీ. మళ్ళీ సింగరేణిలో గులాబీ జెండా ఎగురవేస్తాం అని . ఎన్నికల తరువాత మూతపడే దుకాణాల మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఎస్.రంగంద్ టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ లు. కె.కోటిరెడ్డి,జె.వెంకటేశ్వర్లు, జిఎం కమిటీ మెంబెర్స్ గౌస్ మియా, సంజీవరావు పృల్గొన్నారు.



# మహాశివరాత్రి మహోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** భక్తిశ్రద్ధలతో ఈనెల 18వ తారీఖు నాడు పెనుబల్లి మండలం, నీలాద్రిలో వేంచేసి ఉన్న నీలాద్రిశ్వర స్వామి మహాశివ రాత్రి మహోత్సవంలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు. సంబంధించిన నీలాద్రిశ్వర దేవస్థాన మహాశివరాత్రి మహోత్సవ పోస్టర్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మహాశివరాత్రి మహోత్సవానికి విచ్చేయుచున్న భక్తుల కొరకు నీలాద్రిలో చేసిన ఏర్పాట్లను గురించి ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ఈవో రమణ డైరెక్టర్ మానుకోట మధు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సాంబశివారెడ్డి నందిగం ప్రసాదు, బుడేన్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**మధిర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను,తేళ్ల వసంతయ్య కుమారుడు, అమెరికా వాసి వెంకటేశ్వర రావు వారి సతీమణి డాక్టర్ నళినాక్షి, కుమారుడు డాక్టర్ మల్లిక్, కుమార్తె డాక్టర్ స్వాతి, ఇతర కుటుంబ సభ్యులతో సహా సందర్శించారు. దివంగత వసంతయ్య విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది, పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులతో మాట్లాడి, పాఠశాల పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ విద్యాసంస్థకు తమ 'తేళ్ల నల్లూరి ఫామిలీ ట్రస్ట్' ద్వారా కల్పించిన సౌకర్యాలను సద్వినియాగం చేసుకుని, బాగా చదివి, అభివృద్ధిలోకి రావాలని, ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని, పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులు, పాఠశాల సిబ్బంది, వెంకటేశ్వరరావు గారి కుటుంబ సభ్యులను, శాలువలతో ఘనంగా సత్కరించి, వారు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, చేరుపల్లి శ్రీధర్, హెచ్.ఎమ్. నారాయణ, ఉపాధ్యాయులు, , పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శిమాధవరపు నాగేశ్వరరావు, విద్యార్థుల, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

**కూసుమంచి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)** :మండల పరిధిలో మల్లయేగుడెం టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, గండు లింగయ్య కుమార్తె వివాహ వేడుకల్లో, కూసుమంచి మండల ఎంపీపీ బానోత్ శ్రీనువాసు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**మధిర, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గం కేంద్రంలో గత 20 సంవత్సరాల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్న వారందరికీ ఇళ్ల, స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం స్థానిక తాసిల్దార్ రాంబాబుకి జర్నలిస్టుల ఇల్లు, ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టులు కోరారు.

